AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం



www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

epaper.aakshitha.com
బుధవారం 2, ఏప్రిల్ 2025 | సంపుటి : 15 | సంచిక : 161 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews | akshithatelugudaily







## హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం

- ఆ భూములపై సుప్రీంకోర్టులో కేసులున్నాయి
- చదును పేరుతో కోర్టు ధిక్కారణ
- భూముల వేలం ప్రక్రియతో కాంగ్రెస్ అరాచకానికి పరాకాష్ట
- కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం



వార్త 2లో

కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లను తొలగిస్తూ, మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోందని కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆరోపించారు.

## విధ్వంసం మీ నినాదం!

- మళ్లీ హెచ్‌సీయూ భూముల స్వాధీనానికి..
- రేవంత్‌ది బుల్డోజర్ల పాలన అనటానికి ఇదే నిదర్శనం
- ఎందుకు కాంగ్రెస్‌కు పాలన అప్పగించామని అన్నివర్గాల మనోవేదన
- కాంగ్రెస్ పాలన తీరుపై కేటీఆర్ ఆగ్రహం



వార్త 2లో

అప్పుడు మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చిన రేవంత్, ఇప్పుడు హెచ్‌సీ యూ భూములపై పడ్డాడని ఆయన పాలన లో కేవలం బుల్డోజర్లు తప్ప ఏమి కనిపిం చడం లేదని మాజీమంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు.

## లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయ్

- హెచ్‌సీయూ భూములపై రామేశ్వరరావు కన్ను
- హెచ్‌సీయూ భూములపై ఆనాడు కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదు
- ఘాటుగా స్పందించిన టీపీసీసీ మహేశ్‌కుమార్‌గౌడ్



వార్త 2లో

హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పం దించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని యూనివర్సిటీల భూములపై సర్వే వేయించి కాపాడాలని ముఖ్యమంత్రికి రిక్వెస్ట్ చేస్తానన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- పచ్చి వడ్ల పంటను అమ్ముకోవద్దు
- తూకం, పేమెంట్‌లో ఎలాంటి మోసాలు లేకుండా చర్యలు
- వరి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుదని, కాని కొందరు ప్రజలను తప్పు దోవ పట్టించేందుకు నిరం తరం ప్రయత్నిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్)లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సేర్ఫ్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పొన్నం ప్రభాకర్ మంగళవారం ప్రారంభించారు.

వార్త 2లో

# ఆ భూములపై ముందుకెలా ?

- మంత్రులతో సిఎం రేవంత్ సమీక్ష
- విపక్షాల విమర్శలకు స్పష్టమైన సమాధానం
- బిల్లీరావు చేతిలో ఉన్న భూములను కొట్లాడి సాధించాం
- మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు



వార్త 2లో

హెచ్‌సియూ భూ వివాదంపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ విషయంలో నిజానిజాలను ప్రజల ముందుంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్ అధ్యక్షతన పలువురు మంత్రులు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో భేటీ అయ్యారు.



## రైతుల కళ్ళల్లో నీళ్లు

ఇలాంటి దుస్థితి వస్తుందనుకోలేదు
రజతోత్సవ సభపై వరంగల్ నేతలో కేసిఆర్ చర్చ

వార్త 6లో

## హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కంచ గచ్చిబౌలి భూముల వివాదం నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కంచ గచ్చిబౌలి భూములను పరిరక్షించాలంటూ పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగారు. హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్దకు చేరుకుని నిరసన తెలుపుతున్నారు. యూనివర్సిటీ లోపలికి వెళ్లేందుకు బీజేవైఎం, ఏబీవీపీ, వామపక్షాల నేతలు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్లకు తరలించారు. దాంతో రేవంత్ సర్కారుపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





## హైకమాండ్‌కు జానారెడ్డి లేఖ

రంగారెడ్డి జిల్లా నాయకులకు కేబినెట్‌లో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి

వార్త 2లో



## 2026 నాటికి నక్సలిజం నిర్మూలనే లక్ష్యం

- నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య ఆరుకు చేరిక
- హోంమంత్రి అమిత్ షా వెల్లడి


2

## ఢిల్లీ చేరుకున్న చిలీ అధ్యక్షుడు

ప్రధాని మోడీతో భేటీ

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

చిలీ అధ్యక్షుడు గాబ్రియేట్ బోరిక్ ఫాంట్ భారత్ పర్యటనలో భాగంగా ఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భారత ప్రధాని మోడీని ఆయన కలిశారు. ఇరు దేశాల నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు. కాగా, భారత్ పర్యటనలో భాగంగా ఫాంట్ ఢిల్లీలోని మహాత్మాగాంధీ రాజ్‌ఘాట్‌కు చేరుకుని గాంధీజీకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 'చిలీ మంత్రులు, పార్లమెంటు- సభ్యుల బృందం ఢిల్లీలోని మహాత్మాగాంధీ గౌరవార్థం నిర్మించిన రాజ్‌ఘాట్ వద్ద చేరుకుని ఆయనకు నివాళులర్పించాము.



# లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయ్

## హెచ్‌సీయూ భూములపై రామేశ్వరరావు కన్ను

## హెచ్‌సీయూ భూములపై ఆనాడు కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదు

## ఘాటుగా స్పందించిన టీపీసీసీ మహేశ్‌కుమార్‌గౌడ్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని యూనివర్సిటీల భూములపై సర్వే వేయించి కాపాడాలని ముఖ్యమంత్రికి రిక్వెస్ట్ చేస్తానన్నారు. లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయన్నారు. హెచ్‌సీయూ కోసం ఇందిరా గాంధీ 2500 ఎకరాలు ఇచ్చారని తెలిపారు. కేటీఆర్, కిషన్ రెడ్డి చేతిలో చెయ్యేసి చెప్పు బావ అనే లాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రామేశ్వర రావు కన్ను హెచ్‌సీయూ భూములపై పడిందన్నారు. కోర్టులో ఉన్న కారణంగా భూములను కొల్లగొట్టలేకపోయారని తెలిపారు. హెచ్‌సీయూ అన్యాక్రాంత భూముల్లో మై హోం విహంగ భవనం వెలిసిందంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూముల్లో మైహోం భవనాలు కట్టారని... అప్పుడు బీజేపీ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో అక్కడ రోడ్లు వేశారని చెప్పుకొచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ బినామీలకు భూములు ఇచ్చేపుడు వన్య ప్రాణులు కనపడలేదా అని నిలదీశారు. 534 ఎకరాలు ప్రభుత్వం తీసుకున్నందుకు గోపనపల్లిలో 397 ఎకరాల భూమిని యూనివర్సిటీకి కేటాయించారని తెలిపారు. విద్యార్థులను రెచ్చగొట్టి కేటీఆర్ రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయల భూములను కొల్లగొట్టింది బీఆర్ఎస్ నాయకులే అంటూ టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. క్యాబినెట్ విస్తరణపై అభిప్రాయాలు చెప్పామన్నారు. అధిష్ఠానం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. తాముఇప్పటి వరకు ఎలాంటి తేదీలు చెప్పలేదని తెలిపారు. సాయంత్రం ఢిల్లీకి వెళ్తున్నామని.. బీసీ సంఘాల నిరసన కార్యక్రమంలో పాల్గొంటామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# హైకమాండ్‌కు జానారెడ్డి లేఖ

## రంగారెడ్డి జిల్లా నాయకులకు కేబినెట్‌లో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

త్వరలోనే తెలంగాణ కేబినెట్ విస్తరణ ఉంటుందని వార్తలు వస్తున్న తరుణంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేబినెట్ విస్తరణలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన నేతలకు కేబినెట్‌లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ హైకమాండ్‌కు ఆ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి లేఖ రాశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌కు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ నిర్ణయంతో పార్టీకి, ప్రజలకు మేలు జరుగుతుందని తన లేఖలో ప్రస్తావించారు జానారెడ్డి. కేబినెట్ విస్తరణ అంశంపై ఉన్నట్టుండి జానారెడ్డి హైకమాండ్‌కు లేఖ రాయడం కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి కేబినెట్‌లో ప్రాతినిధ్యం లేకపోవడాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అనేకసార్లు బహిరంగంగానే ప్రస్తావించారు. ఈ కోటాలో తనకు కచ్చితంగా మంత్రి పదవి ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే సామాజిక సమీకరణాల నేపథ్యంలో ఆయనకు చోటు దక్కుతుందా ? లేదా ? అన్నది సస్పెన్స్‌గా మారింది. కేబినెట్‌లో ఆరు ఖాళీలు ఉండగా.. ప్రస్తుతం నాలుగు స్థానాలను భర్తీ చేయాలని హైకమాండ్ భావిస్తున్నట్టు కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ నాలుగు కోసం సుదర్శన్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, ఆది శ్రీనివాస్, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి పోటీపడుతున్నారనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. ఒకవేళ ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల వారికి అవకాశం ఇస్తే.. మల్ రెడ్డి రంగారెడ్డికి ఛాన్స్ ఉంటుందని.. అదే జరిగితే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అవకాశం ఉండకపోవచ్చనే టాక్ ఉంది. అయితే అనేక సామాజిక, రాజకీయ కోణాల్లో లెక్కలు వేసుకున్న తరువాత కేబినెట్ విస్తరణ ఉంటుంది.. కాబట్టి తుది జాబితాలో ఎవరికి అవకాశం ఉంటుందో చెప్పడం కష్టమే అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఆ భూములపై ముందుకెలా ?

## మంత్రులతో సిఎం రేవంత్ సమీక్ష

## విపక్షాల విమర్శలకు స్పష్టమైన సమాధానం

## బిల్లీరావు చేతిలో ఉన్న భూములను కొట్లాడి సాధించాం

## మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

హెచ్‌సియూ భూ వివాదంపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ విషయంలో నిజానిజాలను ప్రజల ముందుంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్ అధ్యక్షతన పలువురు మంత్రులు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో భేటీ అయ్యారు. ఈ భేటీలో పూర్వాపరాలను చర్చించారు. అనంతరం మంత్రులు భట్టి, శ్రీధర్ బాబులు సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఆస్తి, ఒక అంగుళం భూమిని కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయంలో కొంతమంది వ్యక్తులు, కొన్ని పార్టీలతో అనుసంధానంగా ఉన్న సంఘాలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వర్సిటీ భూమి వర్సిటీకే ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పనికి అడ్డుతగిలితే ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. సచివాలయంలో నిర్వహించిన మంత్రుల మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. కంచె గచ్చిబౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హెచ్ సీయూ ఇంచు భూమి కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు. హెచ్ సీయూ భూములను గుంజుకుంటున్నారని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే తమ ఆలోచన అని అన్నారు. 13 ,01,2004 వరకు ఆ భూములు హెచ్ సీయూవేనని చెప్పారు. ఆ తర్వాత 2004 లో బదలాయింపు కింద హెచ్ సీయూకి పక్కనే 397 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందన్నారు . ఆనాటి ప్రభుత్వానికి హెచ్ సీయూ 400 ఎకరాలు ఇచ్చిందన్నారు. బిల్లీరావు అనే వ్యక్తి చేతిలో ఇన్ని రోజులు ఆ భూమి ఉందన్నారు భట్టి. ఆ భూమి తమదేనని బిల్లీరావు సుప్రీంలో రిట్ పిటిషన్ వేశారని చెప్పారు. 2014నుంచి2013 వరకు ఆ భూములను బీఆర్ఎస్ ఎందుకు పట్టించుకోలేదని భట్టి ప్రశ్నించారు. వేల కోట్ల భూమిని 400 ఎకరాలు ప్రైవేట్ వ్యక్తికి ఎలా అప్పగిస్తాం. ప్రభుత్వ భూమి ఇంచు కూడా వెళ్లకూడదని కేబినెట్ నిర్ణయించింది. ఈ భూములపై కాంగ్రెస్ సర్కార్ పోరాడింది. హైకోర్టులో కొట్లాడి కేసు గెలిచాం. దశాబ్ద కాలం పోరాడి ఆ భూములను కాపాడినం. వేల కోట్ల విలువైన భూములను ప్రజలకు దక్కేలా చేశాం. ప్రజల కలలను నిజం చేసేందుకు మేం పోరాటం చేస్తున్నాం. మా ఆలోచన అంతా సంపదను సృష్టించడంపైనే. రాజకీయ స్వార్థం కోసం కొన్ని పార్టీలు కుట్ర చేస్తున్నాయి అని భట్టి అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హెచ్ సీయూ విద్యార్థులు ఆందోళన పడొద్దు..పార్టీల ప్రలోభాలకు లోనవద్దని సూచించారు. కంచె గచ్చి బౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. 400 ఎకరాలు20 ఏండ్లుగా న్యాయపోరాటంలో ఉందన్నారు. వర్శిటీ విద్యార్థులు, సిబ్బందికి తాము విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. హెచ్ సీయూ భూమిలో ఇంచు భూమిని కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు. వారం రోజుల క్రితమే హెచ్ సీయూ వీసీ,సబ్ రిజిస్ట్రార్ తో తాము సంప్రదింపులు జరిపామన్నారు. కొంత మంది వ్యక్తులు విద్యార్థులను రెచ్చగొడుతున్నారు. తప్పుడు ప్రచారాలను ప్రజలకు చేరవేస్తున్నారు. 2016లో సీనియర్ ఐఏఎస్ అధికారితో కమిటీని వేశారు. గందరగోళం సృష్టించేందుకు బీఆర్ఎస్,బీజేపీ కుట్ర చేస్తున్నాయి. జీవ వైవిధ్యానికి ఎలాంటి నష్టం కల్గించకుండా చూస్తాం. ప్రభుత్వ భూమిలో ఉన్న రాక్స్,లేక్ లను కాపాడుతాం. 2003లో ఆనాటి ప్రభుత్వం తప్పిదం చేసింది. 400 ఎకరాల ప్రభుత్వాన్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రైవేట్ వ్యక్తి చేతిలో ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది అని శ్రీధర్ బాబు అన్నారు. వారం రోజుల క్రితం హెచ్‌సీయూ వీసీ, రిజిస్ట్రార్‌తో ప్రభుత్వ పరంగా మేం సంప్రదింపులు చేశాం. వారికి స్పష్టంగా చెప్పాం. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించాలని భావించాం.

# హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం

## ఆ భూములపై సుప్రీంకోర్టులో కేసులున్నాయి

## చదును పేరుతో కోర్టు ధిక్కారణ

## భూముల వేలం ప్రక్రియతో కాంగ్రెస్ అరాచకానికి పరాకాష్ట

## కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లను తొలగిస్తూ, మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోందని కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలనుకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిదని, అటవీ లక్షణాలు కలిగిన ఏ భూమినైనా కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా నరికివేయలేమని సుప్రీం కోర్టుతీర్పులున్నాయని ఆయన అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోందని, వట ఫౌండేషన్ అనే ఎన్‌జీవో దాఖలు చేసిన కేసులో ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. ఆ భూములను వేలం వేయడం కుదరదని.. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం భూముల చదును పేరుతో కోర్టు ధిక్కారణకు పాల్పడుతోందని బండి సంజయ్ విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మించి కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజా ప్రయోజనాలకు కాకుండా ప్రభుత్వ భూములను అడ్డగోలుగా విక్రయించడాన్ని రేవంత్ రెడ్డి గతంలో వ్యతిరేకించిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. కంచె గచ్చిబౌలి భూముల విక్రయం కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట అని, తక్షణమే గచ్చిబౌలి భూముల అమ్మకంపై ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని బండి సంజయ్ కుమార్ అన్నారు. కాగా కంచె గచ్చిబౌలి భూములపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిల్‌ను న్యాయస్థానం స్వీకరించింది. బుధవారం విచారణ జరగనుంది. ఆ 400 ఎకరాలు హెచ్‌సీయూ భూమి అని, అటవీ భూమిలో వన్య మృగాలకు ఆవాసం ఉందదని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ భూములను డీఫారెస్టేషన్ చేసి అమ్మి రూ. వేల కోట్లు దండుకోవాలనుకోవడం దుర్మార్గమన్నారు. ఈ క్రమంలో వట ఫౌండేషన్ 400 ఎకరాల వివాదాస్పద భూముల వ్యవహారంపై ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేసింది. కంచె గచ్చిబౌలి భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని పిటిషన్‌లో కోరారు. అత్యవసరంగా పిటిషన్ స్వీకరించి విచారణ చేపట్టాలని వట ఫౌండేషన్ లాయర్ కోరారు. బుధవారం ఈ పిటిషన్‌ను విచారిస్తామని న్యాయస్థానం పేర్కొంది.

# విధ్వంసం మీ నినాదం!

## మళ్లీ హెచ్‌సీయూ భూముల స్వాధీనానికి..

## రేవంత్‌ది బుల్డోజర్ల పాలన అనటానికి ఇదే నిదర్శనం

## ఎందుకు కాంగ్రెస్‌కు పాలన అప్పగించామని అన్నివర్గాల మనోవేదన

## కాంగ్రెస్ పాలన తీరుపై

## కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

అప్పుడు మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చిన రేవంత్, ఇప్పుడు హెచ్‌సీయూ భూములపై పడ్డాడని ఆయన పాలనలో కేవలం బుల్డోజర్లు తప్ప ఏమి కనిపించడం లేదని మాజీమంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్ర పరిస్థితి చూస్తుంటే అసలు కాంగ్రెస్‌కు ఎందుకు పాలన అప్పగించామంటూ అన్నివర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు. తొలుత పర్యావరణ పరిరక్షణ పేరుతో చాలా మంది పేదల ఇండ్లను కూల్చివేశారని మండిపడ్డారు. ఆ తర్వాత అభివృద్ధి పేరుతో గిరిజన గ్రామాలను వెంబడించారని.. బంజరు భూములు, బల్లులు కూడా గుడ్లు పెట్టవు అన్నారని.. ఇప్పుడు మీరు జంతువుల గూళ్ళను వెంటాడి సామూహిక హత్యలు చేస్తారంటూ మండిపడ్డారు. విధ్వంసం మీ ఏకైక నినాదం! మీ ఖజానాను దాఖలు చేయడమే ఏకైక నినాదం.. నేను మిమ్మల్ని అడుగుతున్నాను రేవంత్ రెడ్డి.. మీ బుల్డోజర్లు వారాంతంలో, రాత్రిపూట ఎందుకు నిరంతరాయంగా పనిచేశాయి.. మీరు కోర్టుకు ఎందుకు భయపడుతున్నారు? మీరు ఏమి దాచారు? అంటూ తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో హెచ్‌సీయూ భూముల్లో బుల్డోజర్లు చదును చేస్తుండడంతో అక్కడి అటవీ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో జింకలు అక్కడ ఏం జరుగుతుందో తెలియక ఆగమాగం అవుతున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. పెద్ద సంఖ్యలో అర్ధరాత్రి మోహరించిన బుల్డోజర్లతో నెమళ్లు అరుపులతో అటవీ ప్రాంతం దద్దరిల్లింది. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. కంచె గౌచ్చిబౌలిలోని హెచ్‌సీయూ సమీపంలో ఉన్న 400 ఎకరాల భూమిని ఇటీవల కాంగ్రెస్ అమ్మేయాలని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించింది. ఆ స్థలాన్ని చదును చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే పెద్ద ఎత్తున బుల్డోజర్లను మోహరించారు. చదును చేయడాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. ఆ భూమి యూనివర్సిటీదేనని పేర్కొంటున్నారు. ప్రకృతి విధ్వంసాన్ని ఆపాలని.. అక్కడ ఉంటున్న జీవరాశిని కాపాడాలని విద్యార్థులతో పాటు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

## పచ్చి వడ్ల పంటను అమ్ముకోవద్దు

## తూకం, పేమెంట్‌లో ఎలాంటి మోసాలు లేకుండా చర్యలు

## వరి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుదని, కాని కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్)లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సేర్ప్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పొన్నం ప్రభాకర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో మొదటి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పోతారంలో ప్రారంభించుకున్నామన్నారు. పచ్చివడ్ల పేరుతో పంటల వద్ద అమ్ముకునే ప్రయత్నం చేయొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొస్తే మద్దతు ధర వస్తుందని తెలిపారు. తూకంలో మోసం లేకుండా, డబ్బుల పేమెంట్ విషయంలో కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 'గతంలో ఓ ఆసామి మా గ్రామంలో ధాన్యం కొనుగోలు చేసుకుని పోయాడు డబ్బులు ఇవ్వలేదని నా దగ్గరికి వచ్చారు. అలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రభుత్వమే మీ దగ్గర ధాన్యం కొనుగోలు చేస్తుంది ' అని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కొనుగోలు కేంద్రాలు ఈరోజు ప్రారంభం చేసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు సంబంధించి భవిష్యత్తులో ఇంకా అనేక ప్రయోజనాలు కలిగించేలా నిర్ణయం తీసుకుంటుందన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామన్నారు. అగ్రికల్చరల్ పనిముట్లు మండల సమైక్యాల ద్వారా ఇచ్చి రైతులకు ఉపయోగపడేలా చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు, సమైక్య సంఘాల ద్వారా 600 ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే గ్రామాల్లో జరుగుతుందని.. అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు వస్తామని తెలిపారు. ఫేస్ -1, ఫేస్ -2 కింద ఇల్లు మొత్తం లేనివారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా గ్రామంలో నిర్ణయం తీసుకోవాలన్నారు. నేటినుంచి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు, ఉద్యోగులకు, మహిళలకు సంక్షేమ పథకాలకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలు ముందుకు తీసుకుపోయేలా ప్రభుత్వాన్ని అక్కా చెల్లెళ్లు ఆశీర్వదించాలని కోరారు.

# 2026 నాటికి నక్సలిజం నిర్మూలనే లక్ష్యం

## నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య ఆరుకు చేరిక

## హోంమంత్రి అమిత్ షా వెల్లడి

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా నిర్మూలిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గినట్లు వెల్లడించారు. నక్సల్ రహిత భారత్‌ను నిర్మించే దిశగా మనం మరో మైలు రాయిని చేరుకున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా వరుస ఎన్‌కౌంటర్‌లు చోటు- చేసుకుంటున్న విషయం తెలిసిందే. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ కాల్పుల్లో అనేక మంది మావోలు హతమవుతున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతపై అమిత్ షా తాజాగా స్పందించారు. దేశంలో నక్సలిజాన్ని అంతం చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కఠినమైన విధానాన్ని అవలంభిస్తున్నట్లు చెప్పారు. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారని.. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. భారత్‌లో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గాయి. తద్వారా కొత్త మైలురాయిని సాధించాం. మోదీ ప్రభుత్వం నక్సలిజం పట్ల కఠినమైన విధానాన్ని అవలంబిస్తోంది. మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి కృషి చేస్తున్నాము. 2026 మార్చినాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తాం' అని అమిత్ షా వ్యాఖ్యానించారు. హోంమంత్రిత్వ శాఖ రూపొందించిన నివేదికల ప్రకారం.. దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 ఉన్నాయి. అధికారిక రికార్డుల ప్రకారం..2015లో ఇవి 35 ఉండగా..2018 నాటికి 30కి తగ్గాయి. 2021నాటికి 25కు వచ్చాయి. తాజాగా వాటి సంఖ్య 6కు చేరింది. మరోవైపు రాష్ట్రంలో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించేందుకు అమిత్ షా ఈనెల 4, 5 తేదీల్లో ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించ నున్నారు. ఈ సందర్భంగా ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కార్యకలాపాలను సమీక్షించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అనంతరం షా ఏప్రిల్ 7, 8 తేదీల్లో జమ్ముకశ్మీర్‌లో కూడా పర్యటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



# గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మంచినీటి సరఫరా లోప బూయిష్టం

## సమీక్షలన్ని కాగితాలకే పరిమితం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఎన్ని రివ్యూలు నిర్వహించిన కాగితాలకే పరిమితమాగ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నటువంటి డివిజన్లో విలీన గ్రామాలతో సహా ప్రభుత్వం చెబుతున్నట్టుగా వేసవిలో నీటి సరఫరా లోపం లేకుండా చూడాలని మంత్రులు ఇన్చార్జి మంత్రులు ఉన్నతాధికారులతో ఎన్ని సమావేశాలు నిర్వహించిన క్షేత్రస్థాయిలో అవి మీటింగ్లు గానే పరిమితమైతున్నాయని నగర ప్రజలు వాపోతున్నారు. అనేక అపార్ట్మెంట్లు,కొత్త నిర్మాణాలు కానీ అవే పైపులుగ్రేటర్ వరంగల్ పరిధిలో ఇబ్బడి ముబ్బడిగా వెలసిన అపార్ట్మెంట్లు అలాగే అనేక మురికివాడలు కొత్త ఇండ్ల నిర్మాణాలు విరసి గత 40 సంవత్సరాల క్రితం వేసినటువంటి మంచినీటి పైప్లైన్లు మాత్రమే సేవలందిస్తున్నాయి గత తెలంగాణ రాష్ట్ర సర్కార్ వేసినటువంటి మిషన్ భగీరథ పూర్తిగా విఫలమైంది ఎక్కడ కూడా అవి సక్రమంగా పనిచేయడం లేదు గతంలో నల్లాలు ఉన్నచోటే నాళాలు వేశారు ఎక్కడ కూడా అవి సక్రమంగా పనులు నిర్వహించడం లేదు పాత నల్లాలు కూడా రావడం లేదు దీనిని ఎన్నిసార్లు ప్రజలు పాలకులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయింది అధికారుల్లో జవాబుదారితనం లోపించింది.

### కనీసం అరగంటైనా నీరు రాదు






గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ దేశ పేట ఫిల్టర్ బెడ్

పరిధిలో ఉన్నటువంటి అనేక డివిజన్లకు కనీసం అరగంట కూడా మంచినీటి సరఫరా కావడం లేదు వస్తున్న నీరు కూడా అనేక చోట్ల మంచినీటి లీకులు ఉండడంతో తిరిగి ఉదయం వస్తున్న నీరు ఆ దుర్గంధంతో పది నిమిషాలు వస్తుంది ఆ తర్వాత వచ్చే 20 నిమిషాలతో కనీసం 10 బిందెల మంచినీరు కూడా రానటువంటి పరిస్థితి నగర ప్రజలకు దాపురించింది ఈ రకమైన సేవలతో వరంగల్ నగరపాలక సంస్థ తన సేవలు కొనసాగిస్తుంది గ్రేటర్ వరంగల్ పరిధిలో మేయర్ ఐఏఎస్ కమిషనర్ అందిస్తాయిల అధికారులు ఉన్నప్పటికీ మంచినీటి సరఫరాలలో లోపం కారణంగా నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైతున్నారు రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో సమీక్షలు నిర్వహిస్తున్న కాగితాలకే పరిమితమైతున్నాయి ఇప్పటికైనా గ్రేటర్ పాలకులు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే గ్రేటర్ వరంగల్ పరిధిలో ఉన్నటువంటి డివిజన్లు ముఖ్యంగా 12 13 15 20 25 1,2 డివిజన్లో మంచినీటి సరఫరా కనీసం అరగంట కూడా రావడంలేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. సి,కే,ఎం కాలేజి ముందు రోడ్డు కల్వర్టు పై నీటి సరఫరా పైపు లీకేజి అరికట్టాలి,అలాగే నేల పైన లీకైతున్న నీరు డ్రైనేజీ లో కలుస్తూ తెల్లారి మళ్ళీ సప్లై అయ్యింది అధికారులు గమనించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## మండల వ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం





**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఉగాది పండుగ రోజున సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.అదేవిధంగా వివిధ గ్రామాలలో మంగళవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,సిపిఐ నాయకులు కలిసి చింతలపాలెం,ఎర్రకుంట తండా ,కొత్తగూడెం వివిధ గ్రామాలలో డీలర్ల రేషన్ షాప్ వద్ద రేషన్ కార్డు కలిగి ఉన్న మహిళలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరాల కొండారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోర్తాల సీతారెడ్డి,సిపిఐ నాయకులు ఉస్తేలా నారాయణరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు దొండపాడు వెంకటరెడ్డి, చింత్రాల సురేందర్, తాళ్లూరి సత్యం, సింగిల్ విండో చైర్మన్ వేములూరి రంగాచారి, హనీమిరెడ్డి, మతిన్, గంధం రామచంద్రయ్య, చిత్తలూరి ధనలక్ష్మి, షేక్ మబ్బులు భాష, బాలచంద్రు, రవి, నాగేశ్వరరావు, డీలర్ కొండలు సార్, రాజశేఖర్ రెడ్డి, ఎర్రగుంట తండా మాజీ సర్పంచ్ వాంకుడోత్ హుస్సేను, కొత్తగూడెం మాలావత్ సామ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన: చిలువేరు అభి గౌడ్...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా ఆర్టీఏ మెంబెర్గా... నియమితులైన ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభిగౌడ్... మర్యాద పూర్వకంగా ఎం.పిని హైద్రాబాధ్యలోని వారి స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసే కార్యకర్తలను పార్టీ ఎల్లప్పుడు గుర్తిస్తుందన్నారు. వారందరిని కాపాడుకోవడంతో పాటు అవకాశాలు ఇవ్వడంలోనూ ముందు ంటుందన్నారు. 15 ఏళ్లుగా ఓ స్టూడెంట్ లీడర్గా పార్టీలో పనిచేస్తున్న అభిగౌడ్ను పార్టీ హైకమాండ్ గుర్తించి జిల్లా రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్గా అవకాశం ఇవ్వడం సంతోషమన్నారు. అభి రాబోయే రోజుల్లో మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షిస్తూ అనందనలు తెలిపారు. అనంతరం అభి గౌడ్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి తకు ఆర్టీఏ మెంబర్గా అవకాశం కల్పించిన పార్టీ హైకమాండ్తో పాటు ఎంపీ చామల కిరణ్కుమార్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం పాటకి నిరసన ప్రదర్శన మద్దతు అక్రమ అరెస్ట్ లు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మంగళ వారం రోజు భారతీయ జనతా పార్టీ నాయకులందరినీ మియాపూర్ పోలీస్ స్టేషన్ లో అక్రమ అరెస్టులు చేయడం జరిగింది రెండు రోజుల నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని ప్రభుత్వానికి చెందిందని అక్రమంగా ఆ భూమిని బుల్డోజర్లతో క్లీన్ చేస్తున్నందుకు అది యూనివర్సిటీ స్థలం అని చెప్పి హెచ్ సీ యు విద్యార్థులు దాన్ని వ్యతిరేకిస్తూ ఉంటే మద్దతు తెలపటానికి మంగళ వారం రోజు హెచ్ సీ యు సందర్శనానికి బయలుదేరుతున్న బిజెపి కార్యకర్తలని అక్రమ అరెస్టు చేసినందుకు నిరసిస్తున్నాము అని తెలిపారు. మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, జిల్లా నాయకులు హరికృష్ణ, గుండె గణేష్ ముదిరాజ్, విజేందర్ సింగ్, ప్రభాకర్, గంగారం మల్లేష్, పాపయ్య, డేవిడ్, రవికాంత్, ముఖేష్, కే ప్రసాద్, వారిని, ముందస్తు అరెస్టు లు చేశారు.



# పేద ప్రజల పక్షపాతి కాంగ్రేస్ ప్రభుత్వం

### ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే ప్రజా ప్రభుత్వం ఉద్దేశయిశివ యాదవ్ వెల్లడి

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం రోజు అస్మతపుర్ గ్రామపంచాయతీ లోని చందకాన్ గూడెం లో మంచాల మండలం ఎం ఆర్ ఆర్ అధ్యక్షులు శివ యాదవ్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శివ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షపాతి అని, ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజాప్రభుత్వ ఉద్దేశమని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నా చేతుల మీద ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందని, తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని, తెల్ల రేషన్ కార్డు పైన 6 కిలోల సన్నబియ్యం ప్రతి నెల పంపిణీ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఆయన అన్నారు. గత బి.ఆర్.ఎస్ 10 సంవత్సరాల ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు కాలేదని, వున్నా రేషన్ కార్డులను ఏదో ఒక సాకుతో తొలగించడం జరిగిందని, వారి పాలనలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం జరిగిందని, ఆ బియ్యంలో కూడా పురుగులు ఉండేవని, ఆ బియ్యం కూడా నాణ్యత లేనివని ఆయన అన్నారు. అదేవిధంగా రాజీవ్ యువ వికాస్ కార్యక్రమాన్ని ఏప్రిల్ 14 తారీకు వరకు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించిందని, యువతి, యువకులు ఈ కార్యక్రమానికి అప్లై చేసుకుని, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని ఆయన అన్నారు. యువత చెడుదారులకు పోకుండా, క్రికెట్ బెట్టింగ్ వెళ్లకుండా, బెట్టింగ్ యాప్ లకు పోకుండా, డ్రగ్స్ కు అలవాటు పడకుండా, లిక్కర్ కు బానిస కాకుండా, ఉండాలని, చదువు పైన దృష్టి సాధించాలని, జ్ఞానం వైపు ప్రయాణించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లా జగన్,మంథని వెంకటేశ్, మాదంశ్రీను,పుట్ట తిరుమల్,మంథని భార్గవ్,గొడుగు అర్జున్, శంకర్,మంథని మహేష్,పొలముని పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం సన్నబియ్యం పథకం

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ఆరుట్లలో ఘనంగా సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకం నిరుపేదలకు వరం లాంటిదని పేదలందరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రోజున ఆరుట్ల గ్రామంలోని మూడు రేషన్ షాపుల వద్ద లబ్దిదారులకు స్వీట్లు పంచుతూ ఘనంగా సంబరాలు చేసుకుంటూ సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ప్రజల హృదయాల్లో నిలిచిపోతుందని పేద ప్రజల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న పథకాల వల్ల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ మాజీ ఎంపిటీసీలు కావలి శ్రీనివాస్ లాలగారి శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షకార్యదర్శులు రావుల భాషయ్య, దాసరమోని రమేష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా, బుట్టి కృష్ణ, మార లక్ష్మణ్, కంబాలపల్లి బుగ్గరాములు, కోరే బాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య,మార సురేష్, అంతటి రాజు గౌడ్, ఎన్నిదుల సురేష్, వస్పరి కుమార్, సుంకరి ప్రవీణ్, మద్దెల గోపాల్,దాసరమోని అశోక్ భాస్కర్ రైనా ఎండి అశ్రఫ్, కావలి దర్శన్, ఇంద్రోజు సుకేశ్వర్, గడ్డం సత్తయ్య, గడ్డం మల్లేష్,మారగోని శివ,ఎన్నిదుల మహేష్, డాక్టర్ దశరథ, ఎండి జాఫర్, ఎండి అఖిల్,తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజల పక్షపాతి కాంగ్రేస్ ప్రభుత్వం

### ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే ప్రజా ప్రభుత్వం ఉద్దేశం .... కోడూరి రమేష్



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

ఇబ్రహీంపట్నం మండల్ తులేకలన్( పెత్తుల్ల) గ్రామంలో మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు తులేకలాన్(పెత్తుల్ల) గ్రామంలో రేషన్ షాప్ వద్ద రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అందించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ను ఇబ్రహీంపట్నం మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదేశంలో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయమన్నారు.పేద ప్రజలు గుండె చప్పుడు మన ప్రజా ప్రభుత్వం అన్నారు.ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే మన ప్రభుత్వం ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రేషన్ డీలర్ కోడూరి శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాచాపల్లి సాయి, పెండ్యెలా గణేష్, కోడూరి మహేష్, గ్రామ పెద్దలు.గజ్జల సామెల్, చింతకింది రాజు, మహిళలు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వెన్న నిఖిల్ రెడ్డి విగ్రహం ఆవిష్కరణ

**ఆవిష్కరించిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి**

**సూర్యాపేట,, అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట బిఆర్ ఎస్ పార్టీ నాయకులు వెన్న రవితేజ రెడ్డి తమ్ముడు వెన్న నిఖిల్ రెడ్డి చిన్న వయసులోనే రోడ్డు ప్రమాదంలో మరణించడం అత్యంత భాధాకరమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు కాసరబాద్ సమీపంలోని వారి వ్యవసాయ క్షేత్రం లో వెన్న నిఖిల్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని, స్మారక వనాన్ని జగదీష్ రెడ్డి ప్రారంభించారు. నిఖిల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెన్న నిఖిల్ రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భగవంతుడు ఆయన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిఖిల్ రెడ్డి తల్లిదండ్రులు వెన్న సతీష్ రెడ్డి మాధవిలు, సోదరుడు రవితేజ రెడ్డి లు పాల్గొని నిఖిల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, గండూరి ప్రకాష్, ఆకుల లవకుశ, ఉప్పల ఆనంద్, మొరిశెట్టి శ్రీనివాస్, జీడి భిక్షం, నెమ్మది భిక్షం, వంగాల శ్రీనివాస్ రెడ్డి,గాలి సాయికిరణ్, సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు ముదిరెడ్డి అనిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# మెకార్థీయిజం వైపుగా

**ప్రస్తుతం ట్రంప్ ప్రభుత్వం స్వేచ్ఛగా భావాలను వ్యక్తం చేస్తున్నవారిని అణగదొక్కుతున్న తీరు చూస్తుంటే 1950 దశకంలో సెనేటర్ జోసెఫ్ మెకార్థీ నాయకత్వంలో ప్రజాస్వామ్యవాదులపై సాగిన వికృతమైన వేట గుర్తుకొస్తోంది. ఆ వేటలో ఒక తరానికి చెందిన మేధావులపై, కళాకారులపై కమ్యూనిస్టులన్న ముద్ర వేసి వారిని బలిపశువుల్ని చేశారు. అంతే కాదు. దాని ప్రభావం అమెరికా దేశపు సృజనాత్మక జీవితాన్ని దశాబ్దాలపాటు దెబ్బతీసింది. డేనియల్ హమ్మెట్, డాల్టన్ ట్రంబో, బెర్టోల్ట్ బ్రెక్ట్, చార్లీ చాప్లిన్ వంటి ప్రముఖ కళాకారులు, రచయితలు, లారెన్స్ క్లీన్, రిచర్డ్ గుడ్విన్, ఇ.హెచ్ నార్మన్, డేనియల్ థార్నర్, మోసెస్ ఫిన్లే, ఒవెన్ లాట్టిమోర్ వంటి విద్యావేత్తలనే గాక, అణుబాంబును తయారు చేయడం కోసం అమెరికా తలపెట్టిన మాన్‌హటన్ ప్రాజెక్టుకు నాయకత్వం వహించిన రాబర్ట్ ఒపెన్ హీమర్, జె.ఎం.కీన్స్‌తో కలిసి బ్రెట్టన్‌వుడ్ సంస్థలను స్థాపించడంలో ముఖ్య పాత్ర పోషించిన హారీ డెక్స్‌టర్ వైట్ వంటి వారిని సైతం మెకార్థీయిజం బలి తీసుకుంది.**



అమెరికాలో కమ్యూనిజం వ్యాప్తి కోసం సాగిన ప్రయత్నాలపై శోధించడానికి ఏర్పాటు చేసిన పలు కమిటీల ముందు వీరంతా హాజరై తమ సంజాయిషీలను ఇచ్చుకోవలసిన స్థితి ఏర్పడింది. ఈ విధంగా నిరాధారమైన అనుమానాల ప్రాతిపదికన సాగిన వేధింపుల, అణచివేతల పర్యవసానంగా అమెరికా చాలా భారీగా కోల్పోయింది. మెకార్థీయిజం కారణంగా తూర్పు, ఆగేయ ఆసియా దేశాల మీద విశేష పరిజ్ఞానం ఉన్న మేధావులను అమెరికా కోల్పోయింది కనుకనే ఆ దేశం వియత్నాం యుద్ధంలో ఇరుక్కుని చేదు అనుభవాలను చవి చూడవలసి వచ్చిందని కొందరు విమర్శకులు భావించారు. ఆ మేధావులనే గనుక కాపాడుకుని వున్నట్లయితే అమెరికా వియత్నాం ఊబిలో కూరుకుపోయి వుండేదికాదని వారు అభిప్రాయపడ్డారు. అప్పటి మెకార్థీయిజంతో పోల్చి ప్రస్తుతం ట్రంప్ చేపడుతున్న వేధింపు చర్యలూ అదేమాదిరిగా ఉన్నాయని చాలామంది భావిస్తున్నారు. కొలంబియా యూనివర్సిటీ ప్రొఫెసర్ బ్రూస్ హిగ్గిన్స్ ఈ అభిప్రాయాన్ని బలంగా వినిపిస్తున్నారు. కేవలం కొద్దిపాటి కేసుల్లో అరెస్టులు, స్వదేశాలకు తిప్పి పంపడాలు వంటివి జరిగినంత మాత్రాన ఏకంగా మెకార్థీయిజం తిరిగి వచ్చేసిందని భావించడం అతిగా చూడడమే అని మొదట అనిపించవచ్చు. పైగా ఇప్పటివరకూ ట్రంప్ ప్రభుత్వం తన దాడులకు అక్ష్యాలుగా అమెరికా పౌరులు కానివారిని మాత్రమే ఎంచుకుంది. కాని మెకార్థీయిజం అమలు జరిగిన కాలంలో విదేశీయులే కాకుండా, అమెరికన్ పౌరులు కూడా దాని దాడులకు గురయ్యారు. అయితే, ఇలా సర్దిచెప్పుకున్నంత మాత్రాన అంతా బాగానే ఉందనుకోలేం. ప్రస్తుతానికి మహమ్మద్ ఖలీల్ కేసు ఒక్కటిగానే కనిపించవచ్చు. కాని అటువంటి కేసులు వేలాదిగా తలెత్తే పరిస్థితి ఉంది. మహమ్మద్ ఖలీల్ ఒక అమెరికన్ విద్యార్థి. అతడికి గ్రీన్‌కార్డు ఉంది. అమెరికన్ పౌరురాలిని అతడు వివాహం చేసుకున్నాడు. ఆమె ఎనిమిదో నెల గర్భంతో ఉంది. కాని ఖలీల్‌ని అరెస్టు చేశారు. అతడిని స్వదేశానికి తిప్పి పంపేయబోతున్నారు. గాజా భూభాగం మీద సాగిన జాతి హననాన్ని ఖండిస్తూ కొలంబియా విశ్వవిద్యాలయంలో జరిగిన ప్రదర్శనకు నాయకత్వం వహించడమే ఖలీల్ చేసిన నేరం అని ఆరోపిస్తున్నారు. ఇలా మొదట గ్రీన్ కార్డులు ఉన్నవారిని లక్ష్యంగా చేసుకుని తిప్పి పంపేయడం పూర్తయిన తర్వాత నిరసన ప్రదర్శనల్లో పాల్గొన్న అమెరికన్ పౌరుల వంతు వస్తుంది. "విదేశీ ఉగ్రవాదాన్ని" సమర్థించినందుకు వారినీ శిక్షిస్తారు. స్వేచ్ఛగా తమ భావాలను, నిరసనలను వ్యక్తం చేసినందుకు కొందరిపై వేధింపులకు, అణచివేతలకు పూనుకోవడం ఒకసారి మొదలయ్యాక ఆ అణచివేతలు ఏదో ఒక్క సెక్షన్ ప్రజానీకానికే పరిమితం అవుతాయని అనుకుని స్థిమితపడలేం. అందుచేత అమెరికాలో మెకార్థీయిజం తరహాలో అణచివేతలు, వేధింపులు మొదలయ్యాయని మనం భావించడంలో తప్పు లేదు. వాస్తవానికి ప్రస్తుతం సాగుతున్న అనుమానితుల వేట ఆ నాడు సెనేటర్ జోసెఫ్ మెకార్థీ సాగించిన దానికన్నా ఎక్కువ దుర్మార్గంగా ఉంది. ఇప్పుడు ఖలీల్ కేసులో అమెరికన్ ప్రభుత్వం 1952లో చేసిన 'ఇమ్మిగ్రేషన్ అండ్ నేషనాలిటీ యాక్ట్' లోని క్లాజులను ఉపయోగించడానికి తయారైంది. 'అమెరికాలో నివసించే ఏ విదేశీయుడైనా చేపట్టే కార్యకలాపాల వలన అమెరికా విదేశాంగ విధానం మీద ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని అమెరికా హోం శాఖ కార్యదర్శి భావిస్తే అటువంటి వ్యక్తిని వెంటనే అమెరికా నుండి వెనక్కి పంపేయవచ్చు' అని ఆ చట్టంలో ఉంది. దాని ప్రకారం ఏ విదేశీయుడైనా, అతడికి లేదా ఆమెకు వీసా ఉన్నా, గ్రీన్ కార్డు ఉన్నా సరే అమెరికన్ ప్రభుత్వం అనుసరించే విదేశాంగ విధానాన్ని విమర్శించడానికి వీలు లేదు. ప్రస్తుతం ఖలీల్ కేసులో అతడు హమాస్ అనే 'ఉగ్రవాద' సంస్థతో సంబంధాలు కలిగివున్నట్టు ఆరోపిస్తున్నారు. అలా ఆరోపించడానికి వాళ్ళ వద్ద ఏ ఆధారాలూ లేవు. దానితోబాటు ఖలీల్ 'యూదు వ్యతిరేకత'ను ప్రదర్శిస్తున్నాడని ఆరోపిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా యూదు వ్యతిరేకత వ్యక్తం అయితే దానిపై అమెరికా పోరాడేందుకు కంకణం కట్టుకుంది. ఇప్పుడు ఇజ్రాయిల్ గాజాలో సాగిస్తున్న దారుణ మారణ కాండను గనుక విమర్శిస్తే అది 'యూదు వ్యతిరేకత'గా పరిగణించడం జరుగుతుంది. దానివల్ల అమెరికా విదేశాంగ విధానానికి ఇబ్బంది కలుగుతుంది. అందుకే ఖలీల్‌ను వెనక్కి పంపేయాలని నిర్ణయించారు. ఖలీల్ మాదిరిగా ఎవరైనా అమెరికన్ పౌరుడు గనుక వ్యవహరిస్తే, ఇజ్రాయిల్-వ్యతిరేక ప్రదర్శనల్లో పాల్గొంటే, వాళ్ళు కూడా అమెరికా విదేశాంగ విధానానికి భంగకరంగా నడుచుకున్నట్టే అవుతుంది (అమెరికా విదేశాంగ విధానం అంటే ఇక్కడ ప్రపంచవ్యాప్తంగా అమెరికా సాగించే సామ్రాజ్యవాద పెత్తనం అని మనం గ్రహించాలి.). అప్పుడు అతడిని, అమెరికన్ పౌరుడు అయినప్పటికీ, నిర్బంధంలోకి తీసుకుంటారు. అంటే, ఇప్పుడు కొనసాగుతున్న అనుమానితుల వేట ఆనాడు జోసెఫ్ మెకార్థీ సాగించిన వేట కన్నా చాలా విస్తృతంగా సాగుతోంది. ఈ వేట కేవలం కమ్యూనిస్టులకు మాత్రమే పరిమితం అయినది కాదు. అమెరికా విదేశాంగ విధానాన్ని విమర్శించడానికి సాహసించినవారు ఎవరైనా వారందరినీ వేటాడుతుంది. పశ్చిమాసియా ప్రాంతంలో ఇజ్రాయిల్ వలసదారులు సాగిస్తున్న దురాక్రమణ విధానాన్ని ప్రశ్నించేవారందరినీ లక్ష్యంగా చేసుకుంటుంది. మెకార్థీయిజం ప్రచ్ఛన్న యుద్ధం (కోల్డ్ వార్) కాలంలో ముందుకొచ్చింది. రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం సోవియట్ యూనియన్ ప్రతిష్ట ప్రపంచవ్యాప్తంగా పెరిగింది. సోషలిస్టు భావాలకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పెరిగింది. ఆ యుద్ధంలో సోవియట్ యూనియన్ చాలా నష్టపోయింది. తన దేశాన్ని మళ్ళీ పునర్నిర్మించుకోవాలన్నదే ప్రధాన లక్ష్యంగా అది పరిగణించింది. కాని సోవియట్ యూనియన్ ప్రతిష్టను దెబ్బ తీయడమే లక్ష్యంగా చేసుకున్న అమెరికన్ సామ్రాజ్యవాదం తీవ్ర స్థాయిలో దుష్ప్రచారానికి పూనుకుంది. సోవియట్ యూనియన్‌కు విస్తరణ కాంక్ష ఉందని, ఆ విస్తరణను అడ్డుకోవడమే తన లక్ష్యం అని ప్రచారం చేసింది.

## విద్యుత్ షాట్ సర్క్యూట్

### లక్ష్మి ఫ్యాషన్ బోటిక్ లో అగ్ని ప్రమాదము





**మిర్యాలగూడ, ఏప్రిల్ 1 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయ సమీపంలో లక్ష్మి ఫ్యాషన్ బోటిక్ లో మంగళవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం జరిగింది. ఉదయం షాపు తెరిచేందుకు నిర్వాహకులు పోలిశెట్టి సక్కుబాయి రాగా లోపలి నుంచి పొగలు వస్తుండటం చూసి షట్టర్లు తీసి విద్యుత్ సరఫరా తొలగించి, నీళ్ళు చల్లి మంటలను ఆర్పారు. షాపులో మగ్గం వేసేందుకు ఉంచిన చీరెలు, బ్లౌజులు, ఇతర దుస్తులు, అదేవిధంగా అందులో జీరాక్స్ మిషన్, లామినేషన్ మిషన్లు కాలిపోయాయి. సుమారు 7 లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం జరిగిందని నిర్వాహకురాలు పోలిశెట్టి సక్కుబాయి తెలిపారు. అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. వారు వచ్చే లోగా మంటలను ఆర్పారు.

## బడుగుల సంక్షేమానికి కృషి

**బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా సమీక్ష సమావేశం**

**జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండమీది నరసింహారావు నియామకం**

**హుజూర్ నగర్ అక్షిత ప్రతినిధి :**



సూర్యాపేట జిల్లాలో కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా సమీక్ష సమావేశంలో భాగంగా జోనల్ కో ఆర్డినేటర్ దయాకరన్ మౌర్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు జిల్లాలోని నాయకులకు బహుజన మహనీయులు మన బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం వారు చేసిన పోరాటాన్ని కొనసాగించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని గుర్తు చేశారు. అలాగే భారత దేశ ప్రజలందరికీ ప్రాణవాయువు లాంటి భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉంది కాబట్టి దాన్ని కాపాడాల్సిన బాధ్యత బహుజన ఉద్యమ నాయకుల మీద ఉందని అన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మత మైనారిటీ ప్రజలందరినీ నిరంతరం జాగృతం చేస్తూ రేపటి స్థానిక ఎన్నికలలో పోటీలో నిలబడాలని సూచించారు. అలాగే సూర్యాపేట జిల్లాకు నూతన జిల్లా కమిటీ నియామకంలో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండమీది నరసింహారావుని నియమించడం జరిగింది.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

**ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకొని ప్రభుత్వ భూములను కాజేస్తున్న ప్రభుత్వం**

**సిపిఎం మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య**

**దేవరకొండ / అక్షిత ప్రతినిధి :**



హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పై, యూనియన్ నాయకుల పై పోలీసుల దౌర్జన్యం సరైన పద్ధతి కాదని సిపిఎం మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్.సీ.యు భూముల రక్షణ కోసం సిపిఎం చేపట్టిన ధర్నాకు వెళ్లకుండా ముందస్తు సిపిఎం నాయకులను జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద,నాయకుల మీద నిర్బంధం పెరిగిందని అన్నారు. గతంలో ప్రతి పక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. ఎన్నికలలో ప్రజలకు అమలు కాని హామీలు ఇచ్చి ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడం సిగ్గుచేటని అన్నారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను,విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన రాష్ట్ర ప్రభుత్వం వాటికి విరుద్ధంగా వ్యవహరించడం సరైనది కాదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ నాయకత్వంలో గత కొని రోజుల నుండి ఉద్యమాలు చేపట్టారని అన్నారు. పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. యూనివర్సిటీ భూములను అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించడం పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ,అప్రజాస్వామికమని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిసు న్నామని,400 ఎకరాల భూమి అమ్మకం విరమించుక ోవాలని,విద్యార్థుల పై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేసిన విద్యార్థులను,వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో సిపిఎం నాయకులు, ఒడపల్లి యాదగిరి బిజిలి లింగయ్య మలిగిరెడ్డి పర్వత రెడ్డి నల్ల శీను బుడిగ వెంకటేష్ ఎండి రహీం పాతనబోయిన జ్యోతి మైనం నరసింహ ఎండి షేక్ ఇక్బాల్ వాలి అంకురి నరసింహ కె.వెంకటయ్య పర్వతం శివలింగం ఉన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన... ఖాజా హస్సన్ ను సన్మానించిన గ్రామ పెద్దలు...!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ అబ్బాస్ కుమారుడు... ఖాజా హాసన్ గురు నానక్ కు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీలో 13 సంవత్సరాలుగా మాథెమాటిక్స్ టీచింగ్ చేస్తూ... తమిళనాడులోని అన్నమలై యూనివర్సిటీలో గౌరవ డాక్టరేట్ పట్టా పొందారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు గౌరవ డాక్టరేట్ పట్టా పొందిన ఖాజా హాసన్ను శాలువాతో సన్మానించి... అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లగొని పుష్ప బాలకిషన్ గౌడ్, జిల్లా బుచ్చయ్య ,లయన్స్ క్లబ్ నార్త్ రీజియన్ చైర్మన్ ఈదులకంటి ప్రతాపరెడ్డి, గుర్రం బాలరాజు, చిమ్ముల సుధాకర్ రెడ్డి, పె చిట్టి మోహన్ రెడ్డి, ఖాజా మోహినుద్దీన్, రాపెల్లి సదానందం, ఆల్వాల రాజు, తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# ఆట



# దీపక్ చాహర్‌పై సీఎస్కే ఫ్యాన్స్ ఫైర్!

ఐపీఎల్ 2025 టోర్నమెంట్ కోసం ముంబై ఇండియన్స్ జట్టులో భాగమైన చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ఆటగాడు దీపక్ చాహర్ సోమవారం కీలక వ్యాఖ్యలు చేశాడు. కోల్‌కతా నైట్ రైడర్స్, ముంబై ఇండియన్స్ మధ్య జరిగిన మ్యాచ్ ముగింపులో దీపక్ చాహర్ బ్రాడ్‌కాస్టర్‌కు దీపక్ చాహర్ ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఈ ఇంటర్వ్యూలో చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య తేడా చెప్పమని అడిగారు. ఆ సమయంలో ఆయన చెప్పిన ఒక విషయం వివాదానికి దారి తీసింది. "చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో ఒకే ఒక్క కెప్టెన్ ఉన్నాడు. కానీ ముంబై ఇండియన్స్ జట్టులో చాలా మంది కెప్టెన్లు ఉన్నారు." అని దీపక్ చాహర్ బదులిచ్చాడు. దీని అర్థం ఏమిటంటే.. సీఎస్కే జట్టులోని ప్రతిదాన్నీ నియంత్రిస్తాడని.. కానీ ముంబై ఇండియన్స్‌కు కెప్టెన్ హార్దిక్ పాండ్యా, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, అనుభవజ్ఞులు సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా నాయకత్వం వహిస్తున్నారని దీపక్ చాహర్ చెప్పినట్లుగా అర్థమవుతోంది. ఈ నేపథ్యంలో దీపక్ చాహర్ ప్రకటన సరైనదేనా అంటూ సీఎస్కే ఫ్యాన్స్ విమర్శిస్తున్నారు. రుతురాజ్ గైక్వాడ్ ప్రస్తుతం సీఎస్కే జట్టు కెప్టెన్ గా ఉన్నాడు. ధోని అతనికి సహాయం చేసినప్పటికీ రుతురాజ్ గైక్వాడ్ చాలా నిర్ణయాలు తీసుకుంటాడు. కాబట్టి దీపక్ చాహర్ చెప్పిన దాని ప్రకారం.. రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీని నిర్వహించడం లేదని అర్థమవుతోంది. ఈ క్రమంలో అభిమానులు దానిని ఎత్తిచూపుతూ దీపక్ చాహర్ ను విమర్శిస్తున్నారు. ఇది మాత్రమే కాకుండా ఐపీఎల్ సిరీస్‌కు సీఎస్కే జట్టు ఎలా సిద్ధమవుతుందనే రహస్యాన్ని కూడా వెల్లడించాడు. దీపక్ చాహర్ మాట్లాడుతూ.. "రెండు జట్లు ఎల్లప్పుడూ ఐపీఎల్ ట్రోఫీ గెలవడం గురించి ఆలోచిస్తూ ఉంటాయి. మొదటి రోజు నుంచే ఐపీఎల్ ట్రోఫీని గెలవాలని అంటూ ఉంటారు. సీఎస్కేతో ఉన్నప్పుడు కోచింగ్ సిబ్బంది ఐపీఎల్ ఫైనల్ లో చివరి ఓవర్ వేస్తున్నట్లుగా ప్రాక్టీస్ చేయమని నాకు చెప్పేవారు. అదే విధంగా బ్యాటర్లకు ఫైనల్ చివరి ఓవర్లో బ్యాటింగ్ చేస్తున్నట్లుగా ప్రాక్టీస్ చేయమని చెబుతారు. ట్రోఫీని గెలవడమే మా లక్ష్యం" అని దీపక్ చాహర్ అన్నారు.

# రోహిత్ బ్యాటర్‌గా రాణించాలి

## ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్



అక్షిత ప్రతినిధి :

ఈ సీజన్లో ముంబై ఇండియన్స్ తొలి విజయాన్ని సాధించిన సంగతి తెలిసిందే. చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ చేతిలో పరాజయం పొందిన తర్వాత ఆదివారం సొంతగడ్డ ముంబైపై తొలి మ్యాచ్ ఆడిన ముంబై.. కోల్ కతా నైట్ రైడర్స్ పై ఎనిమిది వికెట్లతో ఘన విజయం సాధించింది. దీంతో పాయింట్ల పట్టికలో పది నుంచి ఆరో స్థానానికి ఎగబాకింది. ఓపెనర్ కమ్ వికెట్ కీపర్ ర్యాన్ రికెల్టన్ (63 నాటౌట్), అరంగేట్ర బౌలర్ అశ్వనీ కుమార్ (4 వికెట్లు)తో సత్తా చాటి టాప్ ఫర్మార్లుగా నిలిచారు. దీంతో 116 పరుగులకు ఆలౌటైన కేకేఆర.. కేవలం 117 పరుగుల టార్గెన్ ను ముంబై ముందుంచింది. అయితే ఈజీ టార్గెట్ ను ఛేజ్ చేయడంలో ముంబై బ్యాటర్ రోహిత్ శర్మ చెలరేగుతాడనకుంటే దాదాపు బంతికో పరుగు చొప్పున చేసి 13 పరుగులకే ఆలౌటయ్యాడు. ఈ సీజన్ లో మూడు మ్యాచ్ లాడిన హిట్ మ్యాన్ 0, 8, 13 పరుగులతో ఓవరాల్ గా 21 పరుగులే సాధించాడు. దీంతో అతని మీద విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తాజాగా ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ .. రోహిత్ శర్మ వైఫల్యాలపై ఘాటుగా స్పందించాడు. అక్కడ రోహిత్ ప్లేస్ లో ఎవరైనా ఉన్నట్లయితే ఆ ఆటగాడిని తప్పించేవారని పేర్కొన్నాడు. గత సీజన్ నుంచి ముంబై టీమ్ లో కేవలం బ్యాటర్ గా మాత్రమే రోహిత్ ఆడుతున్నాడు. కెప్టెన్ గా హార్దిక్ పాండ్యాకు పగ్గాలను టీమ్ మేనేజ్మెంట్ అప్పగించింది. ఇక ఈ సీజన్ లో రోహిత్ దాదాపు గా ఇంపాక్ట్ సబ్ గా బరిలోకి దిగుతున్నాడు. దీంతో బ్యాటర్ గా కనీస ప్రదర్శన చేయడం రోహిత్ విధి అని వాన్ చెబుతున్నాడు. సీనియర్ రోహిత్ ఇచ్చే ఆరంభాలతోనే జట్టు పుంజుకుంటుందని పేర్కొన్నాడు. తను ఇంపాక్ట్ సబ్ గా బరిలోకి దిగుతుండటంతో కనీసం తన సారథ్య సలహాలను కూడా జట్టు అవసరం పడటం లేదని పేర్కొన్నాడు. ప్రస్తుతం ఇండియన్ వన్డే, టెస్టు జట్టు కెప్టెన్ గా రోహిత్ శర్మ వ్యవహరిస్తున్నాడు. అతని సారథ్యంలో గత కొంతకాలంగా అద్భుతంగా ఆడుతోంది. మరపురాని విజయాలను తన సొంతం చేసుకుంది గతేడాది టీ20 ప్రపంచకప్, ఈ ఏడాది ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలను భారత్ నెగ్గింది. ఇవి కూడా ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా సాధించింది. ప్రస్తుతం క్రికెట్లో రోహిత్ ని మించి అత్యుత్తమ సారథి లేదనడంలో ఎలాంటి సందేహం లేదు. అలాంటి రోహిత్ ను కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించడం ముంబై చేస్తున్న పొరపాటని వాన్ అభిప్రాయ పడ్డాడు. జట్టుకు ఐదుసార్లు కప్పును అందించిన అతని సేవలను వినియోగించుకోవాలని సూచించాడు. ఇక 2020 నుంచి ముంబై కప్పు కొట్టలేదు. గతేడాది పాండ్యా సారథ్యంలో టోర్నీలోనే అత్యధమంగా పదో స్థానంలో ముంబై నిలిచింది. ఈ నేపథ్యంలో టీమ్ మేనేజ్మెంట్ మరోసారి దీనిపై ఆలోచన చేయాలని సూచించాడు. ఇక ఈ సీజన్ లో మూడు మ్యాచ్ లు ఆడిన ముంబై.. రెండింటిలో ఓడిపోయి, ఒక్కదాంట్లోనే గెలిచింది.



# చిన్న షేర్లు.. పెద్ద లాభాలు..

## 2024-25లో రిటైల్ ఇన్వెస్టర్లకు జోష్

## 8 శాతం ఎగిసిన బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ

## 6 శాతం పుంజుకున్న మిడ్‌క్యాప్ ఇండెక్స్

## 5 శాతం వృద్ధితో సరిపెట్టుకున్న సెన్సెక్స్

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

సోమవారం (మార్చి 31)తో ముగిసిన 2024-25 ఆర్థిక సంవత్సరంలో మదుపరులకు చిన్న షేర్లు పెద్ద లాభాలనే పంచిపెట్టాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ ఇండెక్స్‌లు పరుగులు పెట్టాయి మరి. రిటైల్ ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున పెట్టుబడులకు దిగడంతో చిన్న, మధ్యశ్రేణి స్టాక్స్ విలువ అమాంతం పెరిగిపోయింది. ఈ క్రమంలోనే బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 3,471.79 పాయింట్లు లేదా 8 శాతం పుంజుకున్నది. మిడ్‌క్యాప్ సూచీ సైతం 2,209 పాయింట్లు లేదా 5.61 శాతం ఎగిసింది. ఇదే సమయంలో బీఎస్ఈ లార్జ్‌క్యాప్ సూచీ సెన్సెక్స్ మాత్రం 5.10 శాతం మేరకే పెరిగింది. గడిచిన ఏడాది కాలంలో 3,763.57 పాయింట్లు అందిపుచ్చుకున్నట్టు గణాంకాలు చెప్తున్నాయి.

### ఆఖర్లో ఉత్సాహంగా..

మార్చి నెలలో దేశీయ స్టాక్ మార్కెట్లలో కొనుగోళ్ల ఉత్సాహం కనిపించింది. అంతకుముందు వరుసగా 5 నెలల (అక్టోబర్-ఫిబ్రవరి)పాటు సూచీలు పతనమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మార్చి నెల ఇన్వెస్టర్లు సెల్లింగ్ ప్రెషర్ నుంచి బయ్యింగ్ మోడ్‌లోకి రావడం మార్కెట్ సెంటిమెంట్‌ను ఎంతగానో పెంచిందని విశ్లేషకులు చెప్తున్నారు. ఈ ఒక్క నెలలోనే సెన్సెక్స్ 4,216.82 పాయింట్లు లేదా 5.76 శాతం పెరగడం గమనార్హం. అలాగే స్మాల్‌క్యాప్ 3,555.23 పాయింట్లు లేదా 8.25 శాతం, మిడ్‌క్యాప్ 2,939.10 పాయింట్లు లేదా 7.61 శాతం ఎగబాకాయి. ఫలితంగా అప్పటిదాకా వాటిల్లిన నష్టాలు కనుమరుగైపోయాయి. నిజానికి విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) భారతీయ స్టాక్ మార్కెట్ల నుంచి పెట్టుబడుల ఉపసంహరణలకు దిగుతున్నా.. దేశీయ సంస్థాగత మదుపరుల (డీఐఐ)తోపాటు, రిటైల్ ఇన్వెస్టర్లు అండగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఈక్విటీలు ఆకర్షణీయ ప్రదర్శననే కనబర్చగలిగాయి. అయితే మార్చి ద్వితీయార్ధంలో ఎఫ్ఐఐలు కూడా తిరిగి పెట్టుబడులపట్ల ఆసక్తి కనబర్చడం, ఈక్విటీల్లోకి నిధుల వరదను పారించడం కూడా కలిసొచ్చిందని నిపుణులు మార్కెట్ సరళిని విశ్లేషిస్తున్నారు.

### ఆల్‌టైమ్ హైలో..

2024-25 ఆర్థిక సంవత్సరంలో బీఎస్ఈ లార్జ్, మిడ్, స్మాల్‌క్యాప్ సూచీలన్నీ ఆల్‌టైమ్ హై రికార్డులను నమోదు చేశాయి. లార్జ్‌క్యాప్ ఇండెక్స్ సెన్సెక్స్ నిరుడు సెప్టెంబర్ 27న మునుపెన్నడూ లేనివిధంగా తొలిసారి 85, 978.25 పాయింట్లను తాకింది. ఇక సెప్టెంబర్ 24న మిడ్‌క్యాప్ సూచీ 49,701. 15 పాయింట్ల గరిష్ఠాన్ని అందుకున్నది. డిసెంబర్ 12న స్మాల్‌క్యాప్ సూచీ 57,827.69 పాయింట్లను చేరింది. ఇక బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రికార్డు స్థాయిలో గత ఏడాది సెప్టెంబర్‌లోనే రూ.478 లక్షల కోట్లకు వెళ్లింది. అయితే అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రావడం, పరస్పర సుంకాల హెచ్చరికలు చేయడం.. భారత్‌సహా ప్రపంచ మార్కెట్లను కుదిపేసింది. దీంతో తర్వాతి రోజుల్లో పరుగులకు బ్రేక్ పడ్డట్టైంది. కాగా, 2023-24లో బీఎస్ఈ సెన్సెక్స్ 14,659. 83 పాయింట్లు లేదా 24.85 శాతం, మిడ్‌క్యాప్ 15,013.95 పాయింట్లు లేదా 62.38 శాతం, స్మాల్‌క్యాప్ 16,068.99 పాయింట్లు లేదా 59.60 శాతం పెరిగాయి.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# బిజినెస్..

# గ్యాస్ వినియోగదారులకు గుడ్‌న్యూస్..

## ఎల్‌పీజీ సిలిండర్ ధర తగ్గింది..!

అక్షిత ప్రతినిధి :

చమురు కంపెనీలు శుభవార్త చెప్పింది. కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర రూ.41 తగ్గింది. తగ్గిన ధరలు మంగళవారం నుంచే అమలులోకి వస్తాయని చమురు కంపెనీలు ప్రకటించాయి. సవరించిన ధరలతో దేశ రాజధాని ఢిల్లీలో కమర్షియల్ సిలిండర్ ధర రూ.1,762కి చేరింది. ముంబయిలో రూ.1,714.50, కోల్‌కతాలో రూ.1,872, చెన్నైలో రూ.1,924.50కి ధర తగ్గింది. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరతో పాటు పలు కారణాలతో సాధారణంగా ప్రతినెలలోనూ చమురు కంపెనీలు ధరలను సర్దుబాటు చేస్తుంటాయి. మార్చి 1న రూ.6 ధర పెరిగిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 1 రూ.7 తగ్గించిన తర్వాత తాజాగా మరోసారి ధర తగ్గించింది. గత డిసెంబర్‌లో కమర్షియల్ సిలిండర్ ధర ఏకంగా రూ.62 పెరిగింది. తాజా ధర తగ్గింపు రెస్టారెంట్లు, హొటళ్లు, బల్క్ ఎల్‌పీజీపై ఆధారపడే వ్యాపారులకు కొంత ఉపశమనం కలిగిస్తుందని భావిస్తున్నారు. చమురు కంపెనీలు కమర్షియల్ సిలిండర్ ధరలను తగ్గించినా.. 14.2 డొమెస్టిక్ సిలిండర్ల ధరలను యథావిధిగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించాయి.



# ప్రతి పేదవారింటికి సన్న బియ్యం చేరాలి అదే ప్రభుత్వ సంకల్పం

## కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ ఐలమల్లు యాదవ్



**మరిపెడ అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో పేదలకు తెల్ల రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ ఆదేశాల మేరకు మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామంలో కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు ఆధ్వర్యంలో తెల్ల రేషన్ కార్డ్ ఉన్నవారికి సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోట వెంకటరెడ్డి, నల్లు శ్రీకాంత్ రెడ్డి, మచ్చ వెంకట నరసయ్య, మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్, మండల నాయకులు గడ్డం జోగి రెడ్డి, కోట మధుసూదన్ రెడ్డి, కొన్నె సోమయ్య, జూనియర్ రేవంత్ కొమురయ్య, సూత్రపు వెంకన్న, డీలర్ కొన్నె మమత పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నివారించాలి



**అక్షిత న్యూస్, వేములపల్లి:**

వేములపల్లి మండల కేంద్రంలో నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో అనునిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలకు కారకులు ఎవరని ప్రశ్నించారు.కేవలం రెండు నెలల వ్యవధిలో రోడ్డు దాటుతుండగా 10 రోడ్డు ప్రమాదాలు జరగడానికి ప్రధాన కారణం సర్వీసు రోడ్డు లేకపోవడమేనన్నారు,నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే తక్షణమే సర్వీసు రోడ్డు పనులను ప్రారంభించాలని లేనియెడల ప్రజల పక్షాన నిలబడి సిపిఐ రహదారి నిర్బంధం చేసి పోరాడుతుందని దీనికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని అయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మాతంగి సత్యం, మల్లయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతా ప్రమాణాలతో సేవలు అందించి వినియోగదారుల మన్ననలు పొందాలి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వాహనాలకు చెందిన వీల్ కేర్ అక్ససరీస్ సేవలు మంచి క్వాలిటీతో అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు.మంగళవారం ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని పాండురంగాపురం ప్రాంతంలో నూతన ఎస్ ఎస్ వీల్ కేర్ ఆక్ససరీస్ షోరూమ్ ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో తమ అవసరాలకు అనుగుణంగా వాహనాల వినియోగం పెరిగిందని ఆ వాహనాలకు ప్రమాదాలకు గురికాకుండా వుండేందుకు వీల్ అలైన్ మెంట్ వీల్ కేర్ సేవలు తప్పనిసరి అని ఆమె అన్నారు.ఖమ్మం కార్పోరేషన్ కూడా బాగా విస్తరించిందని మెట్రోపాలిటన్ సిటీలకు చేరువలో అన్ని వసతులు సౌకర్యాలు ఖమ్మం నిలిచిందని ఆమె అన్నారు.ఈ సందర్భంగా షోరూమ్ నిర్వాహకులు కొర్ర వివిహెచ్.సీహెచ్ కుమార్ శివ లను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం ప్రముఖ విద్యావేత్త డాక్టర్ పులిపాటి ప్రసాద్ నూతన షోరూమ్ అధినేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో షోరూమ్ నిర్వాహకులు కుటుంబ సభ్యులు తదితరులున్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ దేయ్యం

## ... ఎమ్మెలే మందుల సామేల్

**శాలిగౌరారం ఏప్రిల్ 1.అక్షిత బ్యూరో :**

అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ద్యేయమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామంలో ని రేషన్ షాప్ లో ఉచిత సన్నబియ్యం పథకం పంపిణి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సామేల్ ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రజలు దొడ్డు బియ్యం తినలేని పరిస్థితి ని గమనించి సన్నబియ్యం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు సన్నబియ్యం ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తుందని అన్నారు.రేషన్ షాప్ లో సన్న బియ్యమే కాకుండా కొన్ని నిత్యావసర వస్తువులు కూడా రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అందజేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పాదూరి శంకర్ రెడ్డి, తహసీల్దార్ పి. యాదగిరి, డిప్యూటీ తహసీల్దార్ బిట్ల వరప్రసాద్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేముల గోపినాథ్, జిల్లా ఉపాధ్యక్షులు వడ్లకొండ పరమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోడ అరుణ్ కుమార్, నాయకులు మద్ది మహేష్,మరుపాక శ్రీధర్, గుత్త రవీందర్ రెడ్డి,రేషన్ షాప్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు దండ శంకర్ రెడ్డి, స్థానిక డీలర్ రాచమళ్ల యాదగిరి.పంచాయితీ కార్యదర్శి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# భారతి సేవలు అభినందనీయం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం (ఏ) లో వాచ్ మాన్ గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన చిన్నపొంగు భారతి సేవలు అభినందనీయం అని వక్తలు కొనియాడారు. మంగళవారం నాడు సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం (ఏ) ఖమ్మం నందు వసతి గృహ సంక్షేమ అధికారిణి నెల్లూరి విజయ అధ్యక్షతన జరిగిన చిన్నపొంగు భారతి పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ 39 సంవత్సరాలుగా సాంఘిక సంక్షేమ శాఖ లో వివిధ వసతి గృహాలలో విధులు నిర్వహించి ఎక్కడ కూడా చిన్న రిమార్క్ లేకుండా పనిచేయడం గొప్ప విషయం అన్నారు.టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ భారతి కుటుంబ భాధ్యతలతో పాటు వసతి గృహ విద్యార్థుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ లలిత కుమారి టీఎన్జీవోస్ జాయింట్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్ రాధిక రెడ్డి హాస్టల్ వెల్ఫేర్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు కోడి లింగయ్య నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బిక్కు కార్యదర్శి వెంకట రమణ వెంకన్న మధిర ఏ ఎస్ డబ్ల్యూ ఓ కొత్త వేంకటేశ్వర రావు వసతి గృహ సంక్షేమ అధికారులు యం కోమలి స్టాలిన్ మల్లారెడ్డి వరలక్ష్మి సిబ్బంది రాధ ఈశ్వరమ్మ కళావతి పద్మ శారద అంజమ్మ రాంప్రసాద్ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# అల్పాహార వితరణ, అన్నదానాలకు కేరాఫ్ డైమండ్ బేకరీ

**మిర్యాలగూడ, ఏప్రిల్ 1 అక్షిత ప్రతినిధి :**





మిర్యాలగూడ పట్టణంలోని రైతు బజార్ వద్ద డైమండ్ బేకరీ స్వీట్ హౌస్ ప్రాంగణం అల్పాహార వితరణ, అన్నదాన కార్యక్రమాలకు కేరాఫ్ గా మారింది. డైమండ్స్ బేకరీ స్వీట్ హౌస్ సంస్థల అధినేత, హెూటల్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ సెక్రటరీ, లయన్ మాశెట్టి శ్రీనివాస్ నిత్యం సేవా కార్యక్రమాలతో నేడు పరిచయం అవసరం లేని సామాజికవేత్తగా ఇంటి పేరుయే డైమండ్ శ్రీనివాస్ గా మారిందన్న విషయం పాఠకులకు తెలిసిందే. ఆపదలో ఉన్నవారికి పేదలకు తన వంతు చేయూతనందించేందుకు నిరంతరం ముందుంటారు. రెండు సంవత్సరాల పాటు విజయవంతంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగుల సహాయకులకు ప్రతిరోజు ఉచితంగా అల్పాహార వితరణ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ద్వారా శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంతాలలో పెళ్లిరోజు, పుట్టినరోజు, వేడుకలు తదితర కార్యక్రమాలు నిర్వహించేవారు. తాము ఖర్చు చేయబోయే డబ్బులు కొంత భాగం పేదలకు అల్పాహార వితరణ తన చేసేందుకు దాతృత్వం వహించాలని డిమాండ్ శ్రీనివాస్ చేసిన సంకల్పం సంపూర్ణంగా రెండు సంవత్సరాల పాటు నిరంతరం కొనసాగించి పలువురి ప్రశంసలు పొందిన విషయం తెలిసిందే. ఇటీవల కాలంలో డైమండ్ బేకరీ స్వీట హౌస్ వద్దనే పుట్టినరోజు పెళ్లిరోజు వేడుకల సందర్భంగా పలువురు నేరుగా డైమండ్ శ్రీనివాస్ ను సంప్రదించి అల్పాహార వితరణ అన్నదాన కార్యక్రమాలు తమరి ద్వారా నిర్వహించాలని కోరుతుండడంతో స్వయంగా డైమండ్ శ్రీనివాస్ సేవా కార్యక్రమాలకు నడుం బిగించి అన్ని సౌకర్యాలతో అన్నదాన కార్యక్రమాలు అల్పాహార వితరణ విస్తృతంగా చేపడుతున్నారు. బేకరీ వద్ద నిర్వహించే శుభ కార్యక్రమాలకు తాను బేకరీ వద్దనే ఉచితంగా కేకు కట్ చేయించి దాతృత్వం వహించే వారికి సన్మానించి మరి కొంతమంది సేవా కార్యక్రమం లో పాలు పంచుకునే విధంగా ప్రోత్సహిస్తున్నారు. ప్రార్థించే పెదవుల కన్నా.. సహాయం చేసే చేతులు మిన్న అనే ఆచరణను అమలు చేస్తూ. దాతలు ముందుకు వచ్చి పేదలకు సహాయం చేయాలని డైమండ్ శ్రీనివాస్ కోరారు. మైలవరపు అన్నపూర్ణమ్మ ఆంజనేయులు వర్ధంతి సందర్భంగా కుమారులు కోడళ్ళు మైలవరపు రవిమోహన్, అరుణ దంపతులు, మైలవరపు అనూప్ కుమార్ సరిత దంపతులు, మైలవరపు సాయికుమార్ ల దాతృత్వంతో గట్టు వెంకటేశ్వర్లు తరపున లయన్స్ క్లబ్ వనిత డైమండ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలో మాశెట్టి శ్రీనివాస్ డైమండ్ నేతృత్వంలో సుమారు 300 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో వనిత డైమండ్ ప్రెసిడెంట్ మాశెట్టి గీత డైమండ్, స్వప్న, మధు, మంగతాయి, మిట్టపల్లి విజయ భాస్కర రావు,గట్టు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు పొడిగింపు

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-రాజీవ్ యువ వికాసం పథకంపై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ ఈబీసీ మైనారిటీ యువకులకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా 100 శాతం సబ్సిడీ పై 50 వేల యూనిట్ 90 శాతం సబ్సిడీ పై లక్ష రూపాయల యూనిట్, 80 శాతం సబ్సిడీతో 2 లక్షల రూపాయల యూనిట్ 70 శాతం సబ్సిడీతో 4 లక్షల వరకు యూనిట్ లను యువకులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తుందని అన్నారు.చిన్న నీటి పారుదల రంగంలో యూనిట్ ఏర్పాటు చేసుకునే వారికి 100 శాతం సబ్సిడీ దుర్బల సమూహాలకు లక్ష రూపాయల వరకు 90 శాతం సబ్సిడీ ప్రత్యేకంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయ పరిమితి లక్షా 50 వేల రూపాయల లోపు పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల రూపాయల లోపు ఉండాలని, తెల్ల రేషన్ కార్డులో దరఖాస్తుదారుని పేరు లేని పక్షంలో మాత్రమే ఆదాయ సర్టిఫికెట్ సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయేతర పథకాలకు అభ్యర్థుల వయస్సు 21 నుంచి 55 మధ్యలో ఉండాలని వ్యవసాయ అనుబంధ రంగాల యూనిట్ల ఏర్పాటుదారులకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. 5 సంవత్సరాలకు కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే ఉపాధి పథకం మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణపత్రం కుల ధృవీకరణ రవాణా రంగ పథకాలకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ వ్యవసాయ పథకాలకు పట్టాదారు పాస్ పుస్తకం దివ్యాంగులు సదరం సర్టిఫికేట్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో దుర్బల సమూహ ధ్రువీకరణ మండల శాఖ కమిటీ ద్వారా జారీ చేసిన పత్రంతో పాటు ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేయాలని అన్నారు. లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత వారికి మంజూరు పత్రాలు జారీ చేయడంతో పాటు యూనిట్ గ్రౌండింగ్ వ్యాపార నిర్వహణలో పాటించాల్సిన సూత్రాలపై శిక్షణ కూడా అందిస్తామని ఆసక్తిగల యువకులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎస్ ఎఫ్ ఐ నాయకులను ముందస్తు అరెస్ట్

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

హెచ్ సి యు భూములను ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడాన్ని నిరసిస్తూ ఆందోళనలకు పిలుపు ఇవ్వడం తో ముందస్తు అరెస్ట్ చేసిన కొమురవెల్లిపోలీసులు. తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి ప్రశాంత్ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ లను అక్రమంగా అరెస్టు చేసిన పోలీసులు.నియంతలాగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి నిర్భందాన్ని ప్రయోగిస్తూ అక్రమ అరెస్టులు చేస్తే ఊరుకునేది లేదు.ఉదయం లేవకముందే విద్యార్థి నాయకులను ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టు చేయడం రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనం.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వతీరునిమార్చుకోవాలి.తెలంగాణ రాష్ట్రంలోని గత ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని లేకుండా చేసిందని, నియంతృత్వాన్ని, అహంకారాన్ని ప్రదర్శించిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు అంతకంటే ఎక్కువగా తెలంగాణ రాష్ట్రంలో నిర్భందాన్ని, అహంకారన్ని ప్రదర్శిస్తున్నారు అని వారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాపై ఎన్ని ఒత్తిడిలు తెచ్చిన. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ఇచ్చే ప్రసక్తే లేదు.ప్రజా పాలన కాదు విద్యా వ్యతిరేక ప్రజావ్యతిరేక పాలన.గతంలో విద్యార్థులతో, నిరుద్యోగులతో పెట్టుకున్న కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో కనుమరుగైపోయాడు.మీ యొక్క నియంతనం పాలన కూడా ఎక్కువ-రోజులు సాగదు ఖబర్దార్.రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా నిర్బంధం విద్యార్థుల వల్ల ప్రయోగిస్తే రానున్న రోజులలో ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్ద దింపడానికి కూడా వెనకడం.




# రైతుల కళ్ళల్లో నీళ్లు

## ఇలాంటి దుస్థితి వస్తుందనుకోలేదు

## రజతోత్సవ సభపై వరంల్ నేతలో కేసిఆర్ చర్చ

**గజ్వేల్, అక్షిత న్యూస్:**

కాంగ్రెస్ పాలన అంటేనే వింతైన పాలన అని.. రాష్ట్రంలో మార్పు కోరుకున్న రైతుల కళ్లలో కన్నీళ్లే మిగిలాయని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని.. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చే విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఉండాలని అన్నారు. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామ స్థాయి నుంచి రాష్ట్రా స్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. భారాస రజతోత్సవ సభ కోసం జనం ఆతృతతో ఎదురుచూస్తున్నారని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో కేసీఆర్ మంగళవారం సమావేశమయ్యారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమిపూజ చేయనున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు- చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. కాంగ్రెస్ పాలన వింతంగా ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా తాను ఊహించలేదని చెప్పారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



## ఆద్యంతం వినోదాత్మకం

ప్రదీప్ మాచిరాజు, దీపికా పిల్లి జంటగా నటిస్తున్న చిత్రం 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. ఈ సినిమా ఈనెల 11న థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉంది. నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ అండ్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తోంది. సోమవారం మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా హీరో ప్రదీప్ మాచిరాజు మాట్లాడుతూ, 'సినిమా ఆద్యంతం ఎంటర్టైన్మెంట్‌తో ఉంటుంది. చాలా సరదాగా ఉంటుంది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నాం. నా గత సినిమా మాదిరిగానే ఈ సినిమా కూడా సూపర్‌హిట్ అవుతుందనే నమ్మకంతో ఉన్నాను' అని అన్నారు. 'ఇది నా ఫస్ట్ డెబ్యు ఫిలిం. ఈ సినిమా నా మనసుకి చాలా నచ్చింది. ఇందులో చాలా స్పెషల్ క్యారెక్టర్ ప్లే చేశాను. ఈ క్యారెక్టర్‌లో అన్ని ఎమోషన్స్ ఉంటాయి. చాలా ఎంజాయ్ చేస్తూ ఈ క్యారెక్టర్ ప్లే చేశాను. ఓ మంచి సినిమాతో మీముందుకు రాబోతున్నాం' అని హీరోయిన్ దీపిక పిల్లి చెప్పారు. డైరెక్టర్ భరత్ మాట్లాడుతూ, 'ఇది ఫ్యామిలీ అంతా కలిసి చూసే సినిమా' అని తెలిపారు. 'ఇది బ్యూటీఫుల్ రొమాంటిక్ కామెడీ ఎంటర్. అందరూ థియేటర్స్‌కి వచ్చి ఎంజాయ్ చేయొచ్చు. ఫైనల్ కాపీ చూసాము.



## భిన్న కాన్సెప్ట్‌తో 'ఒక బృందావనం'

కంటెంట్ బాగుంటే చిన్న సినిమా, పెద్ద సినిమా, నూతన తారలు, క్రేజ్ ఉన్న తారలు అనే తారతమ్యాలు ఉండవు. ఈ మధ్య కాలంలో కేవలం కంటెంట్‌తోనే సూపర్‌హిట్‌గా నిలిచిన చిత్రాలు చాలా ఉన్నాయి. తాజాగా ఆ కోవలోకి చేరే చిత్రమే 'ఒక బృందావనం' అని మేకర్స్ చెబుతున్నారు. నూతన నటీనటులు బాలు, షిన్నోవాలతో పాటు శుభలేఖ శుధాకర్, అన్నపూర్ణమ్మ, శివాజీ రాజా, రూప లక్ష్మి, సాన్విత, కళ్యాణి రాజు, మహేంద్ర, డి.డి. శ్రీనివాస్ తదితరులు ఈ చిత్రంలో నటించారు. బొత్స సత్య దర్శకత్వంలో కిషోర్ తాటికొండ, వెంకట్ రేగట్టే, ప్రహ్లాద్ బొమ్మినేని, మనోజ్ ఇందుపూరు ఈ చిత్రాన్ని నిర్మించారు.





## సీట్ ఎడ్జ్ హర్రర్ థ్రిల్లర్‌గా 'అమరావతికి ఆహ్వానం'

ప్రస్తుత కాలంలో హర్రర్ థ్రిల్లర్ సినిమాలకు మంచి డిమాండ్ ఉంది. ఇటీవల బాలీవుడ్‌లో బ్లాక్ బస్టర్ సాధించిన 'ముంజ్యా, స్త్రీ 2' సినిమాలే దీనికి ఉదాహరణ. అలాంటి ఒక ఉత్కంఠభరితమైన కథ, కథనాలతో సీట్ ఎడ్జ్ హర్రర్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న చిత్రం 'అమరావతికి ఆహ్వానం' అని అంటున్నారు మేకర్స్. 'అక్కడొకడుంటాడు'ఫేమ్ శివ కంఠంనేని, ఎస్తర్, ధన్య బాలకృష్ణ, సుప్రిత, హరీష్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి రైటర్, డెరెక్టర్ జీవీకే దర్శకత్వం వహిస్తున్నారు. ఉగాది సందర్భంగా ఈ మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. ఒక మంచి హర్రర్ థ్రిల్లర్‌కి కావాల్సిన మూడ్ పూర్తిగా ఈ పోస్టర్‌లో క్యారీ అయింది. క్రియేటివ్‌గా ఉన్న ఫస్ట్ పోస్టర్‌తోనే సినిమా ఎలా ఉండబోతుంది అనే హింట్ ఇచ్చారు మేకర్స్. ప్రస్తుతం ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్‌కి సోషల్ మీడియాలో భారీ స్పందన లభిస్తోంది. లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బేనర్‌పై కేఎస్ శంకర్‌రావు, ఆర్ వెంకటేశ్వరరావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి కథ, స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వం: జీవీకే, డిఓపి: జె ప్రభాకర్ రెడ్డి, మ్యూజిక్: పద్మనాభన్ భరద్వాజ్, ఎడిటింగ్: సాయిబాబు తలారి, ఫైట్స్: అంజి మాస్టర్, లిరిక్స్: ఉమా వంగూరి, కొరియోగ్రఫీ: రాజ్ కృష్ణ.



## ఈ తరాన్నీ మెప్పిస్తుంది

బాలకృష్ణ హీరోగా శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన క్లాసిక్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ఆదిత్య 369' మళ్లీ వెండితెరపై సందడి చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ సినిమా ఈనెల 4వ తేదీన రీ-రిలీజ్ అవుతోంది. ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం సమర్పణలో, సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో ఈ సినిమా రూపొందింది. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక తెలుగువారి పర్వదినం ఉగాది నాడు అత్యంత వైభవంగా జరిగింది. ఈ మూవీ ట్రైలర్‌ని దర్శకులు బాబీ, అనిల్ రావిపూడి విడుదల చేశారు. ఈ సందర్భంగా సింగీతం శ్రీనివాసరావు మాట్లాడుతూ, 'ఈ సినిమాలో బాలకృష్ణ పోషించిన శ్రీకృష్ణ దేవరాయలు పాత్ర బాగా హైలైట్ అయింది. అలాగే ఇలాంటి సబ్జెక్టుతో నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించి సాహసం చేశారు. ఈ సక్సెస్ క్రెడిట్‌లో సింహభాగం ఆయనదే' అని అన్నారు. 'ఈ సినిమా తీయి. నిర్మాతగా కొన్ని దశాబ్దాలు మిగిలిపోతావు అని బాలసుబ్రమణ్యం అన్నారు. ఆయన మాటే నిజమైంది. ఈ సినిమా నిర్మించడం నా పూర్వజన్మ సుకృతం' అని నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ చెప్పారు. హీరో బాలకృష్ణ మాట్లాడుతూ, 'సినిమా సినిమాకి వేరియేషన్స్ కోసం ప్రయత్నిస్తున్న సమయం అది. చలనచిత్ర పరిశ్రమలో ఈ సినిమా ఒక కమర్షియల్ ట్రెండ్ సెట్ చేసింది. అంతేకాదు ఈ తరాన్నీ మెప్పించే సినిమా కూడా. ఈ సినిమాలో శ్రీకృష్ణదేవరాయలు పాత్ర ధరించడానికి నాన్నగారే ఇన్‌స్పిరేషన్. ఇది మంచి సినిమా అవుతుందన్న నమ్మకంతో దర్శక, నిర్మాతల్ని ప్రోత్సహించాను. ఈనెల 4న మళ్ళీ ఓ అద్భుతం జరగబోతోంది. దేశమంతా ఈ సినిమా గురించి మాట్లాడుకుంటారు' అని అన్నారు.

## పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు కాంగ్రెస్ ప్రభుత్వం...

నిజాంపేట్ లో ఘనంగా పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ...





**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చౌక దారుల దుకాణంలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రమంతా శ్రీకారం చుడుతున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి సూచనల.మేరకు.మంగళవారం.నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని సాయి నగర్ చౌక దారుల దుకాణలలో పేద ప్రజల కోసం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మరియు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి సన్న బియ్యం కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ షేక్ రఫీయా బేగమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ లడ్డుమల్లికార్జున్ మెడ శ్రీను శ్రీనివాస్, రహీమ్, సంజీవ మిట్టు పాల్గొన్నారు...

## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం...

దుండిగల్ పురపాలక లో సన్న బియ్యం పంపిణీ..

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం ఘనంగా..




**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే మొట్టమొదటిసారిగా పేద ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టినందున మంగళవారం.టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ గార్ల ఆదేశాల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా అన్నీ రేషన్ దుకాణాల వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు గార్ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి, పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి,జెడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు సదానందం,జిల్లా ఫిషెర్మెన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోచి మహేశ్ ముదిరాజ్,కొంపల్లి మున్సిపాలిటీ అధ్యఖులు బైరి ప్రశాంత్ గౌడ్,దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు నవీన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి,రాష్ట్ర మైనారిటీ సెల్ జాయింట్ కన్వీనర్ సమీర్ ఖాన్,ఓబిసి సెల్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ భారత్ గౌడ్,131 డివిజన్ అధ్యక్షులు ఇరుగు రాధాకృష్ణ,మాజీ సర్పంచ్లు మిద్దెల యాదిరెడ్డి,రాము గౌడ్,జిమ్మీ దేవేందర్,కావలి గణేశ్,యాదయ్య,మల్లేశ్,నరసింహ,జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి బత్తుల చిరంజీవి,ఏ బ్లాక్ ఎస్సీ సెల్ కన్వీనర్ సల్మోన్ రాజు, దుండిగల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బెంబడి మహేందర్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేశ్,ఓబిసి సెల్ అధ్యక్షులు కుమార్ యాదవ్,సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి,జక్కుల మల్లేశ్,శివ కుమార్ గౌడ్ ,భాస్కర్ గౌడ్ , ఏ.గోపాల్ రెడ్డి, ఏ.మోహన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి,కావాలి గోపాల్, పి నాగేశ్వర్ రావు,డప్పు నరేందర్, చందర్ నాయక్,,ఉపేందర్ రెడ్డి,గోపాల్ రెడ్డి,అశోక్ రెడ్డి,వెంకటేష్ యాదవ్,అంజి ముదిరాజ్,వెంకట్ రెడ్డి ,నరేందర్ గౌడ్ ,నాగరాజు యాదవ్ ,,శ్రీను గౌడ్ ,నవీన్ ముదిరాజ్,సాయి యాదవ్,దొడ్ల శ్రీను, ఖదీర్ , వరుణ్ రాజ్ ,భాస్కర్,యోగి గడ్డం రాజేంద్రరెడ్డి,పెంటయ్య ముదిరాజ్ ,ఈశ్వర్, నాగరాజు,సంగమ,ఎండీ జకీర్, శ్రీనివాస్, రాజు,ఆకుల ప్రవీణ్,పరశురాం గౌడ్,సాధు యాదవ్,ధర్మారెడ్డి,మల్లారెడ్డి,పద్మరావు,సిరిగల్ల బాబు,ప్రకాష్ రావు,రాము,పద్మరావు,నర్సారెడ్డి బాల్ రెడ్డి,సంగోళ్ల మహేందర్,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌తోనే గిరిజనులకు సముచిత స్థానం

## ఎంఎల్సి శంకర్ నాయక్





**మిర్యాలగూడ, ఏప్రిల్ 1 అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర చరిత్రలో ఒక గిరిజనుడికి ఎంఎల్సిగా కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించడం గొప్ప విషయమని ఎంఎల్ఏ కోటలో ఎంఎల్సిగా ఎన్నికైన కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం జంకుతండాలో నూతన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ను బంజారా ఉద్యోగుల సంఘం, జంకుతండ గ్రామపంచాయతీ వాసుల ఆద్వర్యంలో పూలదండ, శాలువా, బోకెలతో ఘనంగా సన్మానించారు. సామాన్య కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు వుంటుందని చెప్పారు. ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్, సంఘం నాయకులు గోవర్ధన్, దేవూజ,తిరుపతినాయక్ లు మాట్లాడుతూ రానున్న రోజుల్లో శంకర్ నాయక్ మరిన్ని పదవులు పొందాలని కోరారు. రాష్ట్ర మంత్రి వర్గంలో గిరిజనులకు అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు గణేష్, మక్ల నాయక్, శంకర్ నాయక్, మాంగ్యనాయక్, మోతీలాల్, నెహ్రూ, పకీర, నగేష్, అఖిల్, నరేందర్, తులిసిరాం, లచ్చిరాం, నగేష్, దివాకర్, పవన్, చిన్న, మహేందర్,హుస్సేన్, పవన్, రాంబాబు పాల్గొన్నారు.

# ప్రతి పేదోడికి కాంగ్రెస్ అండ





## డిసిసి ఓబీసీ చైర్మన్ శెట్టి రామచంద్రరావు

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన డిసిసి ఓబీసీ సూర్యాపేట జిల్లా చైర్మన్ శెట్టి రామచంద్ర రావు.మేళ్లచెరువు మండలం రేవూరు గ్రామంలో కొమ్ము యల్లమ్మ రేషన్ దుకాణం నందు సన్నబియ్యం పంపిణీ శెట్టి రామచంద్రరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ఉగాది రోజున సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో లాంచనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు అని ,ఆహార భద్రత కార్డులు కలిగిన పేదలకు రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం స్థానంలో సన్నబియ్యం ఇస్తామని రాష్ట్రంలో ప్రధాన పార్టీలన్నీ ఏళ్ల తరబడి చెబుతు వచ్చాయి కానీ కాంగ్రెస్ పార్టీ తోనే ఈ పథకం సాధ్యమైనది అని అన్నారు. గడచిన అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలోను కీలక హామీగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి మాట నిలబెట్టుకుంది అని అన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 80% శాతం పేదలకు లబ్ధి చేకూరుతుందని,ఇది చాలా సంతోషకరమైన విషయం అని ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విప్పకుంట్ల సుధాకర్ రెడ్డి,సాదం సత్యనారాయణ, అరమాసు శ్రీనివాసరావు, పసుపులేటి హనుమంతరావు, భూతం సత్యనారాయణ, రంగా లక్ష్మీనారాయణ, ముత్తినేని రమేష్, సీతారామయ్య, కృష్ణ, సతీష్,వెంకటేశ్వర్లు, నార్ల ఆదినారాయణ, గోవిందరాజు,లక్ష్మణరావు గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం..

విశ్వకర్మ రాజీవ్ గాంధీ నగర్ లో సన్న బియ్యం పంపిణీ..





**మేడ్చల్,అక్షిత బ్యూరో :**

ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు బొంగునూరు కిషోర్ రెడ్డి.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చౌక దారుల దుకాణంలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రమంతా శ్రీకారం చుడుతున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి సూచనల మేరకు మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 129డివిజన్ సూరారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పరుష శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో విశ్వకర్మ , రాజీవ్‌గాంధీ నాగర్ లో ముఖ్య అతిధి గా విచెసిన యువజన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కిషోర్ రెడ్డి అన్న చేతులుమీధిగ చౌక దారుల దుకాణలలో పేద ప్రజల కోసం సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంతోష్ ముధిరాజ్, జగన్, సురేందర్ రెడ్డి,రాధిక మారి యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గుణారు...

# నేడు ఢిల్లీలో బీసీల పోరు గర్జన

సభాస్థలిని పర్యవేక్షించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 1 అక్షిత ప్రతినిధి :**

బీసీలకు స్థానిక సంస్థల్లో మరియు విద్యా ఉద్యోగ రంగాల్లో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టాన్ని యధావిధిగా పార్లమెంట్లో చట్టం చేయాలని కోరుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఈ నెల 2న జరిగే బీసీల పోరు గర్జన సభాస్థలి వేదికను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి పరిశీలించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ బీసీల న్యాయమైన డిమాండ్ల కోసం హైదరాబాదు నుండి ప్రత్యేక రైలులో ఢిల్లీకి చేరుకొన్నారు. పార్లమెంటు సమావేశాల్లోనే వాటికి చట్టం చేయాలని అలా చేయని పక్షంలో బిజెపి పార్టీని బీసీల ద్రోహుల పార్టీగా పరిగణిస్తామని పేర్కొన్నారు.



# తుల్జాభవానీ పండుగలో గిరిజనులతో డ్యాన్స్ చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, ఏప్రిల్ 1 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం గోపసముద్ర తండా లో ఉగాది పండుగ సందర్భంగా మంగళవారం నిర్వహించిన తుల్జా భవాన పండుగ సంబురాల్లో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తండా వాసులు గిరిజనులతో కలసి డాన్స్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

బుధవారం, 2 ఏప్రిల్ 2025 పేజీలు : 8




### భూముల అమ్మకం ఆగే వరకు పోరు




వార్త 8లో


# సన్న బియ్యం నిరుపేదల ఆత్మగౌరవ పథకం

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని,చరిత్రలో నిలిచిపోయే పథకమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం పంపిణీలో భాగంగా మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం, జి .ఎడవల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.



వార్త 2లో



### వైద్య సిబ్బంది సమయ పాలన పాటించకపోతే చర్యలు తప్పవు

వార్త 8లో



### వృద్ధాశ్రమం సందర్శించిన ట్రిబ్యునల్ కమిటీ సభ్యురాలు

వార్త 8లో




### దామరచర్లకు రైల్వే స్టేషన్ కావాలి

వార్త 2లో

## సన్న బియ్యం... పేదల ఆత్మగౌరవం

### ఎమ్మెల్యే సామ్యూల్
పేదలకు నాణ్యమైన సన్న బియ్యం
పంపిణీ చేయడమే ఇందిరమ్మ రాజ్యం

వార్త 2లో





### సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రజా పాలనకు నిదర్శనం

వార్త 8లో

# సన్న బియ్యం నిరుపేదల ఆత్మగౌరవ పథకం

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని,చరిత్రలో నిలిచిపోయే పథకమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం పంపిణీలో భాగంగా మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం, జి .ఎడవల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతేకాక గ్రామంలో నాలుగు కోట్ల 63 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం



సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డులలో పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. 3 కోట్ల పది లక్షల మందికి సన్నబియ్యాన్ని ఇవ్వనున్నామని తెలిపారు. 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామని చెప్పారు. కనగల్ మండలంలో 20 ఏండ్ల కింద ఒక్కొక్కటి లక్ష రూపాయలతో తాను 500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని ,ఇప్పుడు మళ్లీ ఐదు లక్షలతో ఇల్లు కట్టిస్తామని చెప్పారు. ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, ఎల్పిజి కనెక్షన్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. ఉచిత బస్సు సౌకర్యం కోసం ఇప్పటివరకు 4000 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. గత ప్రభుత్వం దక్షిణ తెలంగాణను ఎండబెట్టి ఆంధ్రకు నీళ్లు తీసుకెళ్లిందని, ఎస్ఎల్బిసిని పట్టించుకోలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4518 కోట్లు బడ్జెట్లో కేటాయించామని ,ఎస్ఎల్బీసీ టన్నెల్ మిషన్ చెడిపోతే అమెరికా నుండి తెప్పించి బాగు చేయించి పనులు మొదలుపెట్టినప్పటికీ దురదృష్టవశాత్తు అటు వైపు నుండి టన్నెల్ కూలిపోవడం వల్ల పనులు ఆగిపోయాయని, సంవత్సరంలోగా టన్నెల్ పూర్తి చేస్తామని తెలిపారు. కనగల్ మండలంలో 80 కోట్ల రూపాయలతో రోడ్ల పనులు చేపట్టడం జరిగిందని, అన్ని గ్రామాలలో డ్రైన్లు, రోడ్లు వేయి స్తున్నామని, ప్రతి గ్రామంలో డ్రైన్లు




వేశాకే రోడ్లు వేస్తున్నామని చెప్పారు.జి ఎడవెల్లి చెరువు అలుగు గండి మరమ్మతుకు కోటి 30 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తామని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం అనే మరో అద్భుత పథకం తీసుకువచ్చిందని , ఈ పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 వరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం ఉందని, అందువలన నిరుద్యోగ యువతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ ప్రభుత్వం 50 వేల ఉద్యోగాలను ఇప్పటివరకు భర్తీ చేసిందని ,ఇందిరమ్మ ఇండ్ల కు పేదలను గుర్తించాలని ఆయన కోరారు. కనగల్ ఆసుపత్రిని అభివృద్ధి చేయడం జరిగిందని ,పిల్లల్ని బాగా చ దివించాలని ,ఆరోగ్యంగా ఉండాలని, ఏడవల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈనెల 7న బక్కతాయికుంట, నర్సింగ్ బట్ల లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకు స్థాపన చేస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా రేషన్ కార్డుదారులు, రెసిడెన్షియల్ పాఠశాలలు, పాఠశాల,హాస్టల్ విద్యార్థులు, అందరికీ సన్న బియ్యం పంపిణీ చేసేందుకు రైతులు సన్నధాన్యాన్ని ఎక్కువగా పండించాలని, రాష్ట్రప్రభుత్వం సన్నధాన్యాన్ని ప్రోత్సహించడంలో భాగంగా గ్రేడ్ ఏ ధాన్యాన్ని 2320 రూపాయలు క్వింటాలకు చెల్లించి కొంటున్నదని, అలాగే 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని తెలిపారు. సన్న బియ్యం ఉత్పాదన తక్కువగా ఉన్నప్పటికీ రైతులు సన్న ధాన్యం ఎక్కువగా పండించినప్పుడే సన్న బియ్యం పంపిణీకి అవకాశం ఉంటుందని తెలిపారు. సన్న బియ్యం వల్ల వివిధ రకాల లాభాలు ఉన్నాయని, బ్లడ్ షుగర్ లెవెల్స్ నార్మల్ స్థాయికి తీసుకురావచ్చని, అలాగే సులభంగా జీర్ణం అయ్యేందుకు సన్న బియ్యం ఉపయోగపడతాయని చెప్పారు.అంతకుముందు మంత్రి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అంతేకాక 28 లక్షల రూపాయలతో నిర్మించనున్న మూడు సిసి రోడ్లపనులకు, 3 కోట్ల45 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 7 నూతన గ్రామీణ రహదారుల పనులకు, 70 లక్షల రూపాయలతో చేపట్టే ఒక రోడ్డు నిర్వహన పనులకు, మరో 20 లక్షల రూపాయల వ్యయంతో డిఎంఎఫ్టీ కింద చేపట్టనున్న ఒక పనికి శంకుస్థాపన చేశారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మాజీ జెడ్పీటిసి శ్రీనివాస్ గౌడ్, అనూప్ రెడ్డి తదితరులు మాట్లాడారు .నల్గొండ ఆర్డీవోవై. అశోక్ రెడ్డి,ఇన్చార్జ్ డి ఎస్ ఓ హరీష్ , డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, డిసిఓ పత్యా నాయక్,, పంచాయతీరాజ్ ఈ ఈ గిరిధర్, పాల్గొన్నారు .




## దామరచర్లకు రైల్వే స్టేషన్ కావాలి

**మిర్యాలగూడ ఏప్రిల్ 1 అక్షిత ప్రతినిధి :**

గతంలో దామరచర్లకు రైల్వే స్టేషన్ ఉంది. కేవలం ఒక సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం స్వార్థ ప్రయోజనం వలన దామరచర్లకు రైల్వే స్టేషన్ లేకుండా పోయిందని ఇక్కడ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఏర్పాటు చేశారు. స్టేషన్, మండలంలో ఉన్న ప్రజలందరూ హైదరాబాద్ కు పోవాలంటే మూడు, నాలుగు కిలోమీటర్ల దూరం ఉన్న విష్ణుపురం రైల్వే స్టేషన్ కు పోవాల్సి వస్తుంది ఆ ప్రాంతంలో కనీసం రోడ్డు కూడా బాగాలేదనీ కనీసం రాత్రిపూట కనీస వీధిలైట్లు కూడా లేవని రాత్రిపూట అక్కడ నుంచి ప్రజలు మహిళలు చిన్నపిల్లలు ఎత్తుకొని నడుచుకుంటా రావాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రాంత ప్రజల కోసం దామరచర్ల నుండి హైదరాబాద్ పోయే రెండు. మూడు రైళు ఆగే విధంగా చూడవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని దామరచర్ల మండల ప్రజల పక్షాన మరి ఒకసారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వేడుకుంటున్నారు. ఎందుకంటే ఇక్కడి నుండి డబల్ లైన్ వస్తుందని ఈసారైనా సమస్యను పరిష్కారం చేయాలని ప్రయాణికుడు కొండారపు పూర్ణచంద్రనాయుడు కోరారు.

## సన్న బియ్యం... పేదల ఆత్మగౌరవం

### ఎమ్మెల్యే సామ్యూల్

### పేదలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేయడమే ఇందిరమ్మ రాజ్యం

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మండల కేంద్రంలోని దేశం దుకాణాల్లో ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేయడంతోపాటు పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడమే ధ్యేయంగా పనిచేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్న బియ్యం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ చౌక ధరల దుకాణం ( రేషన్ దుకాణం) 1నందు సన్న బియ్యం ప్రారంభించి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే ఎక్కువ శాతం మంది పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. బడుగు,బలహీన వర్గాల, అణగారిన, దళిత, గిరిజన, మైనారిటీ ప్రజలకు మూడు పూటలా అన్నం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యామని ఆయన చెప్పారు. ప్రతి పేదవాళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా పనిచేస్తుందని అన్నారు.బిఆర్ఎస్ 10 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో ఏ ఒక్కరోజు సన్నబియ్యం ప్రజలకు పంపిణీ చేసింది లేదని ఇచ్చిన దొడ్డు బియ్యం కోళ్ల ఫారాలకు, బీర్ల తయారీకి కంపెనీకి వెళ్లిన పట్టించుకోలేదని, బియ్యం మార్పులకు ఎలాంటి ప్రయత్నాలు చేయలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అధ్యయనం చేసిన అనంతరం దారిద్ర రేఖకు దిగున ఉన్న దిగువన ఉన్న ప్రతి పేదవానికి సన్న బియ్యం పంపిణీ చేయాలన్న విప్లవాత్మకమైన మార్పుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రేషన్ కార్డుల మంజూరి విషయంలో బిఆర్ఎస్ పాలకులు ఉదాసీనంగా వ్యవహరించారని విమర్శించారు. అది గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డు అందించాలని రేషన్ కార్డుల మంజూరుకి నిర్ణయం తీసుకుందన్నారు. త్వరలోనే అందరికీ రేషన్ కార్డుల మంజూరు జరుగుతుందని పేర్కొన్నారు.తుంగతుర్తి నియోజకవర్గ బిడ్డగా తుంగతుర్తి అభివృద్ధికి శ్రమిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్, పిఏసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్, తాసిల్దార్ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వై నరేష్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్, జిల్లా యువజన ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, తుంగతుర్తి ప్రెస్ క్లబ్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, యువజన నాయకులు వంశీ, గజ్జి లింగయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

## సన్న బియ్యం పంపిణీ లో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

సన్న బియ్యం పథకం ద్వారా తెలంగాణలో 89.95 లక్షల రేషన్ కార్డుదారులకు,2.81 కోట్ల మంది లబ్ధిదారులకు లబ్ది చేకూరుతుంది అని, ఇచ్చిన మాట నెరవేర్చేందుకు నిరంతరం శ్రమిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంగళ వారం రోజు నల్లగండ్ల గ్రామంలోని రేషన్ దుకాణం నందు పేదలకు పంపిణీ చేసి ప్రారంభించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసే పథకాన్ని సీఎం.రేవంత్ రెడ్డి , మంత్రులు ఉగాది సందర్భంగా హుజూర్ నగర్ వేదికగా ప్రారంభించారనిరాష్ట్రంలోని పేదలందరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని.రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ప్రజాప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం అందించబోతోందని



అన్నారు. ఏప్రిల్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని.ఇప్పటివరకు పంపిణీ చేస్తున్న దొడ్డుబియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేయడం కోసం రూ.2,800 కోట్ల కేటాయించిందని తెలిపారు..రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏడాదికి 24 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం,ఏడాదిలో రెండు సీజన్లలో సేకరించే సన్నధాన్యాన్ని బియ్యంగా మార్చి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి,కిరణ్,కుమార్,ముకుంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ ఉచిత సన్న బియ్యం





**నర్సంపేట అక్షిత ప్రతినిధి :**

నెక్కొండ మండలంలోని గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంగళవారం నర్సంపేట టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,తో కలిసి నెక్కొండ తహసిల్దార్ రాజ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీతో తెల్ల రేషన్ కార్డు కలిగిన పేదలకు సన్న బియ్యం సరఫరా అవుతాయని తెలిపారు. ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీతో పాటు రాబోవు రోజుల్లో రేషన్ షాపుల ద్వారా ఉచితంగా మరిన్ని సరుకులు పంపిణీ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, ఈదునూరి సాయికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, చంద్రగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోక అనిల్, తమ్మిశెట్టి సాంబయ్య, భక్కి నరేష్, రేవంత్, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం, పేదల సంక్షేమం మా ప్రభుత్వ ప్రాధాన లక్ష్యం అని అర్హులైన లబ్ధిదారునికి ఈ పథకం అందేలా నిరంతరం పనిచేస్తున్నాం. ఏదైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హ్యామ్యా నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పెండ్లి మహేందర్ రెడ్డి,రాయపర్తి మండల ప్రజాప్రతినిధులు, శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్, అధికారులు, పార్టీ నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# పురుగుల మందు తాగి ఒకరి మృతి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన ఒగ్గు మహేష్ తండ్రి బాలయ్య వయస్సు (42) సంవత్సరాలు, కులం: కురుమ, వృత్తి: వ్యవసాయ%శీ%, గత 2 సంవత్సరాల క్రితం అప్పు చేసి తన కూతురు పెండ్లి చేసినాడు. అట్టి ఆర్థిక ఇబ్బందుల వలన గత 4 నెలల నుండి మద్యానికి బానిసై అన్నం తినకుండా మనోవేదనకు గురై 29-03-2025 రోజున మధ్యాహ్నం 14:00 నిమిషములకు తన వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగినాడు. వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించగా... 31-03-2025 సాయంత్రం 05:30 నిమిషాలకు మరణిచినడాని తెలియగా, మృతుడి అన్న (ఒగ్గు వెంకటేష్) ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ హెచ్ ఓ బచ్చన్నపేట తెలిపారు. మృతుడికి భార్య ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు.



# సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

మంగళవారం పరకాల నియోజకవర్గంలోని సంగెం మండలం కేంద్రంలోని చౌక ధరల దుకాణం నెం.17 తో పాటు, గీసుగోండ మండలం కేంద్రంలోని చౌక ధరల దుకాణం నెం.24 లో స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. వర్ధన్నపేట నియోజక వర్గంలోని ఇల్లంద గ్రామం లోని చౌక ధరల దుకాణం నెం.20 యందు స్థానిక శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. పాలకుర్తి నియోజకవర్గంలోని రాయపర్తి మండలం కేంద్రరంలో స్థానిక శాసనసభ్యురాలు మామిండ్ల యశస్విని రెడ్డి సన్న బియ్యం పథకాన్ని చౌక ధరల దుకాణంలో ప్రారంభించారు.వచ్చే మూడు రోజుల్లో ఆయా నియోజకవర్గాల్లోని అన్ని చౌక ధరల దుకాణాల్లో సంబంధిత శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్ డి ఓలు, సివిల్ సప్లై అధికారులు తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

## పేదల ఆకలి తీర్చే సన్న బియ్యం

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట మండలంలోని యండ్లపల్లి గ్రామంలో మంగళవారం తెలంగాణ ప్రజా ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నేరవేరుస్తూనే గత ప్రభుత్వాలు చేయలేని ఒక చరిత్రాత్మకమైన పనిని కేవలం సంవత్సరంన్నర కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, ఉత్తమన్న చేసి చూపెట్టారని ఆయన స్పష్టం చేశారు.గతంలో రేషన్ బియ్యం పంపిణీలో మాఫియాలు ఉండేవని ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు. గత పది



సంవత్సరాలలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇపుడు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తుందని పేర్కొన్నారు. సందర్భంగా సన్న బియ్యం పంపిణీ పథకం ప్రజలకు కలిగించే ప్రయోజనాలను వివరించారు.పేద ప్రజలకు పోషకాలతో కూడిన నాణ్యమైన బియ్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ చారిత్రక పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. ఈ పథకం చారిత్రకమని, ఇది రాష్ట్రంలో ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తుందని తద్వారాపేదలకుసన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని పేర్కొన్నారు.

# గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు చేర్యాల మండలంలోని చుంచనకోట రాంపూర్ తదితర గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు సన్న బియ్యం పథకం ప్రారంభించగా, ఆకునూర్ గ్రామంలో మంగళవారం తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి, చేర్యాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భూమని బాలరాజు, ఆకునూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్ తో కలిసి రేషన్ షాపుల్లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు నాయకులతో కలిసి కాంగ్రెస్ మంత్రుల, కొమ్మూరి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పేదలకు ఉచితంగా సన్నబియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని తెలియజేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ

గ్రామానికి చెందిన స్వర్గం గణేష్ మృతి పట్ల, కాంగ్రెస్ నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుంకరి శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాటికొండ రాములు, జంబుల వెంకట్ రెడ్డి, ఎండి హైమత్, వెలుగల రఘువీర్, గ్రామ సోషల్ మీడియా అధ్యక్షుడు అనుముల అనుముల రాజశేఖర్ రెడ్డి, పోరండ్ల వెంకటేష్, రణం శ్రీకాంత్ , శిగుళ్ల బాలరాజు,మెంటే ఉపేందర్,తోళ్ల వేణు, జి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని మండల కేంద్రంలోని రేషన్ దుకాణంలో స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాయపర్తి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సామాన్య ప్రజలకు మేలు కలిగించేలా రూపుదిద్దుకోవాలని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు ఉచిత సన్న బియ్యం పథకాన్ని ఉపయోగపడుతుందని, ఈ పథకాన్ని రైతులకు, వినియోగదారులకు లాభదాయకంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె ఆమె అన్నారు. బియ్యం సరఫరాలో ఎటువంటి లోపాలు లేకుండా, పర్యవేక్షణ జరుగుతుందని ఈ పథకం అమలులో ఏదైనా ఇబ్బంది ఎదురైతే వెంటనే అధికారులకు తెలియజేయాలని ప్రజలను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ కలెక్టర్ సంధ్యారాణి , ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీఓ కిషన్, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పెల్లి మహేందర్ రెడ్డి, కాశీనాథం, గంటలకు గోవర్ధన్ రెడ్డి రా యపర్తి మండల నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల పాల్గొన్నారు.

# సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిది.




**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన సన్న బియ్యం పథకం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో కొనసాగుతోంది అని,ధేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం కరోనా కాలం నుంచి పేదలందరికీ ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుందని దీని కోసం ఏడాదికి పదివేల కోట్లు ఖర్చు చేస్తుంటే సొమ్ము ఒకడిది సోకు ఇంకొకరిది అన్నట్లు రేవంత్ సర్కారు వ్యవహరిస్తోందని బీజేపీ రాయపర్తి మండల అధ్యక్షుడు నూనె అనిల్ యాదవ్ ధ్వజమెత్తారు. ఈరోజు రాయపర్తి మండల కేంద్రము లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు సొంత డబ్బా కొట్టుకుంటూ ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేస్తోందని, కరోనా విపత్తు వేళా పేదలు ఆకలితో అలమటించకూడదనే సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధేశ వ్యాప్తంగా ఉచితంగా బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారు

# భారత వినియోగదారుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శ్రవణ్ కుమార్

**నర్సంపేట అక్షిత ప్రతినిధి :**

భారత వినియోగదారుల సమాఖ్య కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వరంగల్ జిల్లా నెక్కొండ కు చెందిన బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ ఎంపికయ్యారు. మూడు దశాబ్దాలుగా వినియోగదారుల ఉద్యమంతో మమేకమై వినియోగదారుల మండలిలో , పౌర సరఫరాల విభాగానికి సంబంధించిన ప్రభుత్వ కమిటీల్లో శ్రవణ్ కుమార్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.1994లో వినియోగదారుల సాధారణ కార్యకర్తగా మొదలైన శ్రవణ్ ప్రస్థానంలో నెక్కొండ వినియోగదారుల మండలిని ఏర్పాటు చేసి మండల,వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా పదేళ్లకు పైగా బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతీయ కార్యదర్శిగా రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగారు. ప్రస్తుతం వినియోగదారుల మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న శ్రవణ్ కుమార్ కు జాతీయ నాయకత్వం సీసీఐలో చోటు కల్పించి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించింది. ఫుడ్ అడ్వైజరి కమిటీ ,ప్రైస్ మానిటరింగ్ కమిటీలలో పనిచేసిన శ్రవణ్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలో ప్రస్తుతం బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. నూతనంగా తనకు అప్పగించిన ఈ బాధ్యతను అంకితభావంతో నిర్వర్తిస్తానని, తన నియామకానికి సహకరించిన సిసిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, సీసీఐ పూర్వ అధ్యక్షులు మొగిలిచర్ల సుదర్శన్ లకు, తనను ఎంపిక చేసిన సీసీఐ చీఫ్ పాట్రన్ డాక్టర్ అనంత శర్మ, జాతీయ అధ్యక్షులు ప్రీతి పాండే, డైరెక్టర్ కైలాష్ లకు పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు.



# భూ భారతి చట్టంతోనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**-ఖమ్మంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి లచ్చిరెడ్డి**

**-ప్రజా ప్రభుత్వంలో భూ సమస్యలు లేని గ్రామాలే మా లక్ష్యం**

**-గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కోసమే 10,954 మంది జీపీఓల నియామకం**

**-మా ఆత్మగౌరవం కాపాడిన ప్రజా ప్రభుత్వానికి, జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి గారికి రుణపడి ఉంటాం**

**: జీపీఓల రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న భూ భారతి చట్టంతోనే భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి అసలైన మార్గమని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి అభిప్రాయపడ్డారు. మంగళవారం ఖమ్మం లోని ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్ లో గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు సారథ్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టం సమర్ధవంతంగా నిర్వహించుకోవడానికి ప్రజా ప్రభుత్వం 10,954 గ్రామ పాలన అధికారుల పోస్టులను మంజూరు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తిస్థాయిలో రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని లచ్చిరెడ్డి అన్నారు. ప్రధానంగా భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో పాటు భూ భారతి చట్టం-2025తో రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాంది పలికిందని లచ్చిరెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని సుమారు 70లక్షల మంది రైతులకు క్షేత్రస్థాయిలో రైతులకు, ప్రజలకు సేవలందించేందుకు 10,954 మంది గ్రామ పాలన అధికారుల పోస్టులను మంజూరు చేశారని తెలిపారు. పూర్వ వీఆర్వోలు వీఆర్ఏలను మళ్లీ మాతృసంస్థలోకి తీసుకురావడానికి సీఎం రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుని పూర్ వీఅర్వోలు వీఆర్ ఏ ల కుటుంబాలలో వెలుగులు నింపారని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల ఏర్పాటు తహశీల్దార్లు ఆర్డీఓలు జేసీలు కోల్పోయిన అధికారాలను భూభారతి చట్టంతో పునరుద్ధరించుకున్నామని లచ్చిరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యం అయిన రెవెన్యూ శాఖను బలోపేతం చేసినందుకు గాను సీఎం రేవంత్‌రెడ్డికి రెవెన్యూ మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి లచ్చిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో జీఓ నం. 317 తో రాష్ట్రంలో ఉద్యోగులను చిన్నాభిన్నం చేసిన నేపథ్యంలో ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా స్పౌజ్ మెడికల్ తదితర కోణాలలో ప్రభుత్వం బదిలీలను చేసిందన్నారు. రాష్ట్రంలో కొత్త డివిజన్లు, కొత్త మండలాలలో పోస్టుల మంజూరు జూనియర్ అసిస్టెంట్ల నుంచి డిప్యూటీ కలెక్టర్లు వరకు పదోన్నతులు సాధించడం తహశీల్దార్లు ఆర్డీఓలు జేసీలు గతంలో కొల్పోయిన అధికారాలను భూభారతి చట్టం-2025తో పునరుద్ధరణ, పూర్వ వీఆర్ఏలు వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన వారిని తిరిగి వారి సొంత జిల్లాకు తీసుకురావడం తెలంగాణ రాష్ట్ర అండతో రాష్ట్ర ఉద్యోగ జేఏసీ ఉద్యోగులకు అండగా నిలిచిందని అన్నారు. 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్‌సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా నియాకం చేయడం 670 మంది ఫీల్డ్ అండ్ టెక్నికల్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రైవేట్ యాజమాన్యం నుండి ప్రభుత్వ కార్పొరేషన్‌కు బదిలీ చేయడం ప్రస్తుత ప్రజాప్రభుత్వం ఉద్యోగులకు మేలు చేసేలా ప్రభుత్వ పెద్దలతో ఒప్పించామని లచ్చిరెడ్డి తెలిపారు. గ్రామ పాలన ఆఫీసర్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు మాట్లాడుతూ గత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వీఆర్వోలు వీఆర్ఏలను అన్యాయంగా అర్ధరాత్రి లాటరీ పద్ధతిలో వివిధ శాఖలకు బదిపలీ చేసి ఆత్మాభిమానం దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. లచ్చిరెడ్డి గారి సారథ్యంలో వీఆర్వోలకు పూర్వవైభవం సాధించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు డీఎస్ వెంకన్న మంగీలాల్ సర్వే విభాగం ఉద్యోగుల సంఘం నాయకులు బుచ్చయ్య టిజిటీఏ ఖమ్మం భద్రాద్రి జిల్లా కన్వీనర్ కోట రవికుమార్ టీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాక రాష్ట్ర సెక్రటరీ జనరల్ పూల్ సింగ్ చౌహన్ టీజీటీఏ కోశాధికారి శ్రీనివాస్ శంకర్రావు టిజీటీఏ రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు.




# ఖమ్మం జిల్లా గొల్లగూడెం ఈద్గా కమిటీ చర్య అమానుషం

**-ఇస్లాం లో ఇలాంటి సంఘటనలకు తావు లేదు**

**కేపిఎస్ జి సోషల్ మీడియా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఖండన**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ పై కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు చేసిన వివక్షాత్మక వ్యాఖ్యలు నిజమైన సెక్యులర్ విలువలకు వ్యతిరేకంగా ఉన్నాయి. ఇలాంటి వ్యాఖ్యలు దేశంలోని మత సామరస్యాన్ని దెబ్బతీయడం మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య విలువలను కూడా అవహేళన చేసేలా ఉన్నాయి. ఈద్ వంటి పర్వదినాలు మతపరమైన గోడలను అధిగమించి ప్రేమ సామరస్యాన్ని పెంపొందించే సందర్భాలు. మతపరమైన వేడుకల్లో ప్రతి మతానికి చెందిన వ్యక్తులు పాల్గొనడం సహజమే. మాజీ మంత్రి పువ్వాడ కూడా అదే భావనతో ఈద్‌గాలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇది తెలంగాణ సంస్కృతికి అద్దం పడే చర్య. సెక్యులర్ పార్టీ అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేత చేసినా వ్యాఖ్యలు మాజీ మంత్రిని అవమానించిన తీరు సమాజం లో ఆలోచించుకునే లా ఉన్నాయి. ప్రతి భారత పౌరుడికీ మతపరమైన వేడుకల్లో పాల్గొనే హక్కు ఉంది. ఎవరు ఎక్కడ ఉన్నా మతపరమైన వేడుకల్లో భాగస్వామ్యం కావడం వారి వ్యక్తిగత హక్కు ఇస్లాం మతం కూడా ఇదే చెపుతుంది ఎవరు ప్రార్థన స్థలాల్లోకి వచ్చినా వారిని గౌరవించాలి. ఆహ్వానించాలనే చెపుతుంది. పువ్వాడ అజయ్ ఈద్‌గాలో పాల్గొనడం ముస్లిం సోదరులతో ఐక్యతను చాటడం ప్రజాస్వామ్య ప్రేరణకు నిదర్శనం. తెలంగాణ రాష్ట్రం అన్ని మతాలకు సమాన గౌరవం చూపే ప్రాంతం. దీపావళి క్రిస్మస్ వంటి పండుగలు ఏ మతానికి చెందినవైనా సమాజంలోని ప్రతి వర్గం వాటిని జరుపుకుంటుంది. ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియచేసుకుంటారు. కేపిఎస్ జి సోషల్ మీడియా ఇలాంటి విద్వేషపూరిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తుంది. మతపరమైన విభజనల ద్వారా రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూస్తున్న నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. తెలంగాణ ప్రజలు మాత్రం ఐక్యత మరియు సామరస్యాన్ని కోరుకుంటారు. సోషల్ మీడియా తరుపున మేము స్పష్టంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజానీకానికి చెప్పదలచుకుంటున్నాం. మతం కులం అనే గోడలను దాటి ప్రతి పండుగను సంబరంగా జరుపుకోవడం తెలంగాణ సంస్కృతి. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ పై చేసిన అవమానకర వ్యాఖ్యలను ఖండిస్తూ జరిగిన సంఘటన కు బాధ్యత గా బహిరంగ చెప్పాలని డిమాండ్ చేస్తూ మత సామరస్యానికి అనుగుణంగా ఉండేలా రాజకీయ నాయకులు మెలగాలని హితవు పలుకుతూ మాజీ మంత్రిని అవమాన పరిచిన కాంగ్రెస్ నాయకుడి పై పార్టీ పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండు చేస్తుంది.

# హనుమకొండ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన సిపి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మంగళవారం హనుమకొండ డివిజన్ పరిధిలోని సుబేదారి, హన్మకొండ, కెయూసి పోలీస్ స్టేషన్లతో పాటు హన్మకొండ ట్రాఫిక్, సుబేదారి మహిళా పోలీస్ స్టేషన్లను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా హన్మకొండ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీ ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాల కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలని. ట్రై సిటి పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని. నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట్ హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి సత్యనారయణ, ఇన్స్‌స్పెక్టర్లు సతీష్,సత్యనారయణ,రవికుమార్, సీతారెడ్డి, సువర్ణతో పాటు స్టేషన్ ఎస్.ఐలు పాల్గోన్నారు.





# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయాన్ని ఆపేంతవరకు పోరాడుతాం

## నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అక్రమ అరెస్టులను విద్యావంతులు, మేదావులు ఖండాంచాలి,యస్.ఎఫ్.ఐ నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్షుడు నల్లబెల్లి జగదీష్

**అక్షిత, తిరుమలగిరి, (సాగర్) :**

తిరుమలగిరి. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తిరుమల గిరి మండలం లో నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్షుని నల్లబెల్లి జగదీష్ ని పోలీసులు తెల్లవారుజామున అక్రమంగా అరెస్టు చేశారు. అనంతరం జగదీష్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో 400ఎకరాల భూమి ని వేలం వెయ్యడానికి కంకణం కట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని గత వారం రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పోరాడుతున్న విద్యార్థి లోకం పై పోలీ సులు ఉక్కుపాదం మోపడం దుర్మార్గం అన్నారు. విశ్వవిద్యాలయాలు పరిశోధక కేంద్రాలుగా ఉండాలి తప్ప ప్రభుత్వ కాండతో నిత్యం ఆందోళనలు పోలీసుల నిర్బంధంతో ఉండడం ఈ దేశానికి రాష్ట్రానికి ప్రమాదం అన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందని చెబుతున్న మేధావుల మాటలు నీటి మూటాలుగా మారుతున్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరియు కాంగ్రెస్ మంతులు గుర్తుపెట్టుకోవాలని విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వం బతికి బట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దని హెచ్చరించారు . రేవంత్ రెడ్డి మీ తాటాకు చప్పులకు విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అదరదు బెదరదని కెసిఆర్ లాంటి నియంతని ఎదుర్కొన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కోవడం అంత పెద్ద సమస్య కాదని విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు గద్దె దిగడం ఖాయం అని ఇది కాంగ్రెస్ ప్రభుత్వంకు గతంలో అనుభవం కూడా ఉందని అన్నారు. తక్షణమే యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపేయాలని మరియు నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నాయకులు అక్రమ అరెస్టులను విద్యావంతులు మేధావులు ఖండించాలని అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వంలో గతంలోగా ఈ ముందస్తుఅరెస్ట్ లేంటని ప్రశ్నించారు. లికాంగ్రెస్ ప్రభుత్వం ఏడవ గ్యారెంటీ ప్రజాస్వామ్య హక్కులను కాపాడుతామంటే ఇదేనా అని అన్నారు. మొన్న ఉస్మానియా యూనివర్సిటీలో ఎలాంటి ఆందోళన కార్యక్రమాలకు నిర్వహించొద్దని సర్కిల్ విడుదల చేయడం మరియు ఇప్పుడు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయానికి పెట్టడం ముఖ్యమంత్రి మాటకు చేతులకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందని అన్నారు. అరెస్టు చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులను తక్షణమే విడుదల చేయాలని లేని పక్షంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు...



# సామాన్యులకు సన్న బువ్వ...!

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ధనికులకు లాగానే... సామాన్యులకు కూడా... కడుపునిండా అన్నం తినాలనే ఉద్దేశంతో... సన్న బియ్యం అందిస్తున్నట్లు పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు.మంగళవారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం లోని శాతాపురం గ్రామంలో శాసన సభ్యురాలు... సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొని... చౌక దుకాణం ద్వారా సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి మాట్లాడుతూ... నిరు పేదలు కూడా ఉన్న వారిలాగే సన్న బియ్యంతో కడుపునిండా భోజనం చేయాలని గొప్ప ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని నేడు లాంఛనంగా పాలకుర్తి నియోజకవర్గం లో ప్రారంభించుకుంటున్నామన్నారు.తమ ప్రభుత్వం పేదోళ్ల ప్రభుత్వమని, నిత్యం వారి గురించే ఆలోచిస్తూ అభివృద్ధి దిశగా కొనసాగుతామన్నారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా వారి కుటుంబాలలో ఆనందం నింపాలనే గొప్ప సదుద్దేశంతో ప్రారంభించిన పథకం అన్నారు. రైతులు సన్న బియ్యం సాగు పెంచాలని ఉద్దేశంతో 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.అందువలననే రికార్డు స్థాయిలో వరి పంట వచ్చిందన్నారు.పేదలకు నిలువ నీడ కల్పించాలని నియోజకవర్గంకు 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని మొదటి దశలో రాలేదని నిరుత్సాహపడరాదని అర్హులైన వారికి కూడా రెండవ దశలో తప్పనిసరిగా అందజేస్తామన్నారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లతోపాటుగా ఈబీసీ వారికి కూడా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వర్తింప చేస్తామన్నారు. ఈ పథకాన్ని ఏప్రిల్ 14 వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు.తమ ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలోనే అర్హులైన వారికి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు సౌకర్యం కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామన్నారు. 21 వేల కోట్లు రుణమాఫీ చేయడం జరిగిందని, త్వరలోనే మిగతా రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి తాసిల్దార్ శ్రీనివాసరావు గ్రామ పెద్దలు కృష్ణమూర్తి, వెంకటేష్, శ్రీనివాస్, కొండయ్య, సంతోష్, యాకన్న, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.





# సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంపాట వెనక్కి తీసుకోవాలి...!

## సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో భారీ నిరసన...!!

## ప్రజా ఉద్యమాలపై పోలీసు నిర్బంధాన్ని ఆపకుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పతనం తప్పదు...?

## సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**




సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆపాలని సెంట్రల్ యూనివర్సిటీలో పోలీసు నిర్బంధాన్ని నిలిపివేయాలని అక్రమంగా విద్యార్థినేతలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్లే కార్డులు పట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడుతూ... హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని ప్రజాస్వామికంగా రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం సమంజసం కాదన్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న యూనివర్సిటీ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ పోలీసులు అమానుషంగా ప్రవర్తిస్తూ లాఠీచార్జి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యార్థినేతలపై కేసులు పెట్టి వేధింపులకు పాల్పడడం మానుకోవాలని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పుడిప్పుడే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సామాజిక తరగతుల నుండి పేద మధ్యతరగతి విద్యార్థులు యూనివర్సిటీలో విద్యను అభ్యసించేందుకు వెళుతున్న క్రమంలో విశ్వవిద్యాల యాలను నిర్వీర్యం చేసేందుకు ప్రైవేటు యూనివర్సిటీలను ప్రోత్సహించే కుట్రలో భాగంగా ఈ చర్యలకు పాల్పడుతుందని, ఈ ప్రభుత్వ విధానాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కోరారు కాలుష్యం కోరల్లో హైదరాబాద్ మహానగరం చిక్కుకోకుండా స్వచ్ఛమైన ఆక్సిజన్ ఇచ్చే అరుదైన వృక్షాలను కొట్టివేయకుండా భవిష్యత్ తరాల కోసం కాపాడుకుందాం అని అన్నారు. మానవ సమాజం మనుగడకు ఉపయోగపడే ప్రకృతి– జీవవైవిధ్యాన్ని అర్థం చేసుకోలేని ప్రభుత్వ దమన కాండను ప్రతిఘటించాలని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ భూములను అమ్మాలనే అనాలోచిత నిర్ణయం వెనక్కి తీసుకోవాలి వెంటనే యూనివర్సిటీ భూముల్లో ఉన్న బుల్డోజర్లు జెసిబిలను బయటికి పంపాలని డిమాండ్ చేశారు. మంగళవారం రోజు జిల్లా వ్యాప్తంగా విద్యార్థి నాయకులను సిపిఎం నేతలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూముల పట్ల రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేస్తూ ప్రకటన చేయకుంటే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు... ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, సింగారపు రమేష్ , బొట్ల శేఖర్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్, భూక్య చందు నాయక్, మునిగేల రమేష్, చిట్యాల సోమన్న, బిట్ల గణేష్, పార్టీ మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, మాచర్ల సారయ్య, పార్టీ పట్టణ మండల నాయకులు కల్యాణ లింగం, బాల్నే వెంకట మల్లయ్య, పాము శ్రీకాంత్, పి. కళ్యాణి, బి. ధర్మ బిక్షం నాయక్, అజ్మీర సురేష్ నాయక్, ఏదునూరి మదర్, నరసింహస్వామి, లతాకుమారి, తాండ్ర ఆనందం, బ్లెస్సింగ్ టన్ పెద్ది సాయి, ప్రసన్న, భునాద్రి వెంకటాద్రి, సుధాకర్, గాడి శివలింగం, కచ్చ గళ్ళ వెంకటేష్, మున్నీర్ , నామాల యాదగిరి పాల్గొన్నారు.

# మధుర స్మృతులు

## 2000-2001 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## జెడ్పీహెచ్ యస్ వెలిశాల

**తిరుమలగిరి,అక్షిత ప్రతినిధి:-**



తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు 24 సంవత్సరాల తర్వాత ఆత్మీయ కలయికతో ఒకరికి ఒకరు యోగక్షేమాలతో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని చదువుకున్నటువంటి పాఠశాల ప్రాంగణంలో నాటి పూర్వపు గురువులను పిలుచుకొని ఘనంగా సన్మానించి ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకొని వారి తోటి చదువుకున్న పూర్వపు విద్యార్థి బీసు యాకన్న అకస్మాత్తుగా మరణించగా వారి కుటుంబానికి స్నేహితులు బీసు అనిత కుటుంబానికి యాకన్న తోటి చదువుకున్న పూర్వపు విద్యార్థులు 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఉపాధ్యాయుల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలిశాల జెడ్పీ హెచ్ యస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుకునూరి అశోక్ రెడ్డి, ఉపాధ్యాయులు రామలింగయ్య, శ్రీను, రవీందర్, శ్రీనివాస్, పార్థసారథి, అనంత రెడ్డి, ఈశ్వరయ్య, పాపయ్య, సత్యనారాయణ రెడ్డి, బండి యాదగిరి, ఆకుల రమేష్ పూర్వపు విద్యార్థులు దరవత్ రాజశేఖర్ నాయక్,దుపాటి వెంకన్న, మద్దెల యాదగిరి, ఏపూరి రమేష్,మాలోతు మంగు నాయక్,శంకరాచారి, మహేంద్ర చారి, మురళి కృష్ణ, సోమన్న,పాలకుర్తి సవిత, జిలకర మల్లేశ్వరి, ఆకుల మంజుల, చేను స్వరూప, బ్రహ్మదేవర త్రివేణి, దుపటీ ఇందిర, మద్దెల ఏకలక్ష్మి తదితరులు పూర్వపు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# యువత ఉపాధికి రాజీవ్ యువ వికాసం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 1 అక్షిత ప్రతినిధి :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం 15 మార్చి 2025 నుంచి ప్రారంభించారనీ. రాజీవ్ యువ వికాసం - 2025 సంవత్సరం కొరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఇబిసి, ఇడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందిన యువతీ యువకులు ఈ నెల 14లోపు దరఖాస్తు చేసుకోవాలని మిర్యాలగూడ ఎంపీడిఓ ఎం.శేషగిరిశర్మ మంగళవారం విలేఖరులకు తెలిపారు. సంవత్సరానికి 1.50 లక్షల లోపు ఆదాయమున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. రేషన్ కార్డున్నవారు ఆదాయం సర్టిఫికెట్ సమర్పించవలసిన అవసరం లేదన్నారు. రేషన్ కార్డు లేని వారు మాత్రం ఆదాయం సర్టిఫికెట్ సమర్పించాలన్నారు. దరఖాస్తుదారులు వ్యవసాయేతర పథకాలకు 21 సంవత్సరం నుండి 55 సంవత్సరముల లోపు వయస్సు ఉండవలెను. వ్యవసాయ సంబంధిత పథకములకు 21 సంవత్సరం నుండి 60 సంవత్సరాల వయస్సు ఉండవలెనన్నారు. రూ. 50 వేల లోపు రుణం 100 శాతం రాయితీ, రూ. 1 లక్ష లోపు రుణం - 90 శాతం రాయితీ 10శాతం బ్యాంకు రుణం. రూ.1 లక్ష నుండి 2 లక్షల లోపు రుణం 80 శాతం రాయితీ, 20శాతం బ్యాంకు రుణం, రూ.2 లక్షల నుండి 4 లక్షల రుణం, 70 శాతం రాయితీ 30శాతం బ్యాంకు రుణం దరఖాస్తు ఓబిఎంఎంఎస్ (ఆన్లైన్ బెనిఫిసరీ అండ్ మానిటరింగ్ సిస్టం)వెబ్ పోర్టల్ ద్వారా చేసుకోవచ్చున్నారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఆన్లైన్ దరఖాస్తును డాక్యుమెంట్లతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రజాపాలన హెల్ప్ డెస్క్/సేవా కేంద్రంలో సమర్పించాలన్నారు. కొత్తగా దరఖాస్తు చేయదలుచుకున్న వారు ఎంపీడీఓ కార్యాలయంలోని ప్రజాపాలన సేవ కేంద్రంలో డాక్యుమెంట్లు తెచ్చుకుని దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించుటకు ఈ నెల 14వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకునేందుకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయం సర్టిఫికేట్, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జారీ చేసిన కులం సర్టిఫికేట్, ట్రాన్స్పోర్టేషన్ కొరకు పర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాల కొరకు పట్టాదార్ పాస్ పుస్తకం, వికలాంగుల కొరకు సదరన్ సర్టిఫికెట్, పాస్పోర్టు సైజు ఫోటోలు, డాక్యుమెంట్లు సమర్పించాలని కోరారు.

# దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేద్దాం...!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేద్దామని... కురుమ సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేశం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు... తొలి అమర వీరుడు... దొడ్డి కొమురయ్య 98వ జయంతిని ప్రభుత్వం ఘనంగానిర్వహించనున్నది. జిల్లాలోని, మండలాల్లోని, గ్రామంలలోని ప్రజలు సహకరించాలని కురుమ సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేశం పిలుపునిచ్చారు. దొడ్డి కొమురయ్య భూమి కోసం, భుక్తి కోసం, ప్రజాస్వామ్య విముక్తి కోసం తన ప్రాణాలను అర్పించిన ధీరుడు దొడ్డి కొమురయ్య అన్నారు. 20 ఏళ్ల యువకుడిగా ఉన్నప్పుడే భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో ముందుండి పోరాడి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి తొలి అమర వీరుడిగా నిలిచారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో చిర స్థాయిగా నిలుస్తుందన్నారు. వరంగల్ విమానాశ్రయానికి దొడ్డి కొమురయ్య విమానాశ్రయంగా నామకరణం చేయాలని, విగ్రహం పెట్టించాలని ప్రభుత్వాన్ని కోరుచున్నారు.

# వైద్య సిబ్బంది సమయ పాలన పాటించకపోతే చర్యలు తప్పవు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మంగళవారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకీర్తి నగర్ ఆరోగ్య మహిళా క్లినిక్ లో పర్యటించి వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరినారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరినారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపినారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు. కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని డా, జాబిలి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎల్డి కంప్యూటర్ నాగరాజు, వైకుంఠం వైద్య సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమం సందర్శించిన ట్రిబ్యునల్ కమిటీ సభ్యురాలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

మంగళవారం సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ గా డాక్టర్ అనితా రెడ్డి బీమారం సమీపంలోని లార్డ్ పట్టణ నిరాశ్రయుల, వృద్ధ ఆశ్రమానిని సందర్శించి అక్కడ సౌకర్యాలు, సమస్యలు, వృద్ధుల ఇబ్బందులు గురించి విచారించారు. ఇటీవల చెత్త కుండీ వద్ద న చాలా రోజుల నుండి ఉంటూ ఆహారం సైతం లేక ఇబ్బంది పడుతున్న వ్యక్తి గురించి నగరవాసు అందించిన సమాచారం తో ఆశ్రమ నిర్వహకులు ఆశ్రమానికి తీసికొని రాగా అతని గురించి తెలుసుకునే నిమిత్తము సంధ్యంచి అతనితో మాట్లాడి వివరాలు సేకరించి అతని కుటుంబ సభ్యుల గురించి ఆరా తీయగా కేవలం తన పేరు లక్ష్మయ్య అని మాత్రమే చెబుతూ తనకు ఎవరు లేరు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో, నరేష్, మమత తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రజా పాలనకు నిదర్శనం

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రజా పాలనకు నిదర్శనమని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 48 వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పేదల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజల అబిష్మానికి అనుగుణంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో ఆహార భద్రత పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే విధంగా పాలన సాగిస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చొరవతో ప్రజలందరికీ సన్న బియ్యం చేరువయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఊర రామ్మూర్తి యాదవ్, వల్లాస్ దేవేందర్, అరవింద రెడ్డి, పాల్గొన్నారు.

# భూముల అమ్మకం ఆగే వరకు పోరు

## అక్రమ అరెస్టులను విద్యావంతులు, మేదావులు ఖండించాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సైదానాయక్

**మిర్యాలగూడ ఏప్రిల్ 1 అక్షిత ప్రతినిధి :**




నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు మంగళవారం తెల్లవారుజామున అక్రమంగా అరెస్టు చేశారు. అనంతరం కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ ఎస ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400ఎకరాల భూమిని వేలం వెయ్యడానికి కంకణం కట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని గత వారం రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పోరాడుతున్న విద్యార్థి లోకంపై పోలీసులు ఉక్కుపాదం మోపడం దుర్మార్గమన్నారు. విశ్వవిద్యాలయాలు పరిశోధక కేంద్రాలుగా ఉండాలి తప్ప ప్రభుత్వ కాండతో నిత్యం ఆందోళనలు పోలీసుల నిర్బంధంతో ఉండడం ఈ దేశానికి రాష్ట్రానికి ప్రమాదం అన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందని చెబుతున్న మేధావుల మాటలు నీటి ముటలుగా మారుతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాంగ్రెస్ మంత్రులులు గుర్తుపెట్టుకోవాలని విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వం బతికి బట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి మీ తాటాకు చప్పుళ్లకు విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అదరదు బెదరదని కెసిఆర్ లాంటి నియంతని ఎదుర్కొన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కోవడం అంత పెద్ద సమస్య కాదని విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు గద్దె దిగడం ఖాయమని ఇది కాంగ్రెస్ ప్రభుత్వంకు గతంలో అనుభవం కూడా ఉందని అన్నారు. తక్షణమే యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపేయాలని, నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నాయకులు అక్రమ అరెస్టులను విద్యావంతులు, మేధావులు ఖండించాలని అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వంలో గతంలోలా ముందస్తు అరెస్టులేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడవ గ్యారెంటీ ప్రజాస్వామ్య హక్కులను కాపాడుతామంటే ఇదేనా అని ప్రశ్నించారు. మొన్న ఉస్మానియా యూనివర్సిటీలో ఎలాంటి ఆందోళన కార్యక్రమాలకు నిర్వహించొద్దని సర్క్యులర్ విడుదల చేయడం, ఇప్పుడు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయానికి పెట్టడం ముఖ్యమంత్రి మాటకు చేతులకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందన్నారు. అరెస్టు చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులను తక్షణమే విడుదల చేయాలని లేని పక్షంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు లి అరెస్టయిన వాళ్లు ఎస్ఎఫ్ఐ నాయకులు రఘు ఆనంద్ రవి, రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్, పట్టణ కార్యదర్శి నుమన్ బిస్మిల్లా అరెస్టు చేశారు.

# సన్న బియ్యం పథకం చారిత్రాత్మక కార్యక్రమం...

## ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పేదోడికి సన్న బియ్యం పంపిణీ చేస్తుంది

## సన్న బియ్యం పంపిణీ పథకం అమలులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ధన్యవాదాలు

## కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, తెలంగాణ మరిదశ ఉద్యమకారుడు రాయపూడి వెంకటనారాయణ.

**కోదాడ అక్షిత ప్రతినిధి**



భారతదేశ చరిత్రలోనే పేదవాళ్లకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం నిజంగా చారిత్రాత్మకమైనటువంటి నిర్ణయం అని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు రాయ పూడి వెంకటనారాయణ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం లో భాగంగా... మంగళవారం కోదాడ పట్టణంలోని 31వ వార్డులో సన్నబియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఇచ్చిన మాట ప్రకారం సన్నబియ్యం పేదవాళ్లకు పంపిణీ చేస్తూ కాంగ్రెస్ పార్టీ తమ చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ తిప్పిరి శెట్టి సుశీల రాజు కట్టబోయిన జ్యోతి శ్రీనివాస్ యాదవ్ ప్రముఖ న్యాయవాది కే ఎల్ ఎన్ ప్రసాద్ వార్డు ఇంచార్జ్ చామర్తి బ్రహ్మం పాలూరి సత్యనారాయణ పెండెం వెంకటేశ్వర్లు 30 వ వార్డు ఇన్చార్జి బాల్దూరి సుధాకర్ జనపనేని కృష్ణ వేమూరి సురేష్ యాదా సుధాకర్ నెమ్మది దేవమని ప్రకాష్ బాబు సుంకర ంవూరి సత్యం, పాల్గొన్నారు.

